# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 21 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 20/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకార వేడుకలో మోదీ, పవన్ మధ్య ఆసక్తికర సంభాషణ



## ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపులేదు

- ఏ విభాగంలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని స్పష్టం
- మార్చి 31లోపు టారిఫ్‌లు విడుదల చేయాల్సి ఉన్నా..
- ఫిబ్రవరిలోనే విడుదల చేస్తున్నాం
- మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి అంచనా.. రూ.44,323 కోట్లు
- వ్యయ అంచనా రూ. 57,544 కోట్లు..
- రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12,632 కోట్లుగా ఉంది
- అంతరాన్ని భరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది : ఈఆర్‌సీ ఛైర్మన్

**తిరుపతి :** ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ఈఆర్సీ ఛైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ ప్రకటించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల టారిఫ్‌లను ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ఛైర్మన్ గురువారం విడుదల చేశారు. ఏ విభాగంలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని స్పష్టం చేశారు. మార్చి 31లోపు టారిఫ్‌లు విడుదల చేయాల్సి ఉన్నా.. ఫిబ్రవరిలోనే విడుదల చేస్తున్నామన్నారు. మూడు డిస్కమ్‌ల ద్వారా రాబడి అంచనా.. రూ.44,323 కోట్లు కాగా, వ్యయ అంచనా రూ. 57,544 కోట్లు అని ఛైర్మన్ తెలిపారు. రాబడి వ్యయాల మధ్య అంతరం రూ.12,632 కోట్లుగా ఉందని వెల్లడించారు. అంతరాన్ని భరించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.

## ఏపీ తన వాటాకు మించి...
# నీళ్లు వాడుకుంది..!!

- కృష్ణా రివర్‌బోర్డుకు తెలంగాణ లేఖ

- నాగార్జునసాగర్ నుంచి, శ్రీశైలం నుంచి ఏపీ ఇప్పటికీ నీటిని తీసుకుంటోంది
- ఫిబ్రవరి 11 వరకు నీటి వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొంటే..
- ఆంధ్రప్రదేశ్‌కు 27.03 టీఎంసీలు, తెలంగాణకు 131.75 టీఎంసీల మిగులు ఉంది
- ఈ నీటి వినియోగానికి ప్రణాళిక ఇవ్వాలని కోరింది బోర్డు...
- కేటాయించిన దానికంటే 64 టీఎంసీలు తక్కువగా ఉందని తెలిపింది తెలంగాణ రాష్ట్రం

2లో

శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీళ్లన్నీ తమకే చెందుతాయని తెలంగాణ కేఆర్ఎంబీకి లేఖ రాసింది. ఏపీ ఇప్పటికే తన వాటాకు మించి వాడుకుందని, ఈ పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోకుండా చర్యలు తీసుకోవాలని కృష్ణా బోర్డును కోరింది. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...




నాగార్జునసాగర్ నుంచి, శ్రీశైలం నుంచి ఏపీ ఇప్పటికీ నీటిని తీసుకుంటోందని, ఆ రాష్ట్రానికి కేటాయించిన దానికంటే మించి వాడుకొన్నా మళ్లీ నీటి వినియోగ ప్రణాళిక ఇమ్మని రెండు రాష్ట్రాలను కోరడం ఏంటి ప్రశ్నిస్తూ తెలంగాణ నీటిపారుదల శాఖ కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. ఫిబ్రవరి 11 వరకు నీటి వినియోగాన్ని పరిగణనలోకి తీసుకొంటే.. ఆంధ్రప్రదేశ్‌కు 27.03 టీఎంసీలు, తెలంగాణకు 131.75 టీఎంసీల మిగులు ఉందని.. ఈ నీటి వినియోగానికి

## నిబద్ధతతో నా మంత్రిత్వశాఖ
# బాధ్యతలు నిర్వహిస్తున్నా..

- వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయా..
- ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోంది
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోంది
- ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి
- అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం
- పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలు..
- నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నా..: పవన్ కల్యాణ్

**అమరావతి:** ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వెన్ను నొప్పి కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు.



పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



## చైనాతో అమెరికా
# డీల్..!!

- ట్రేడ్‌వార్ భయాల వేళ ట్రంప్ సిగ్నల్
- దూకుడు నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..
- చైనా విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధం
- డ్రాగన్‌తో ట్రేడ్ డీల్ రూపుదాల్చే అవకాశం ఉందని తాజాగా వ్యాఖ్యలు
- వాణిజ్య లోటును తగ్గించుకోవడం కోసమే ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు
- చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకునే వస్తువులపై 10 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం

దూకుడు నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. డ్రాగన్‌తో ట్రేడ్ డీల్ రూపుదాల్చే అవకాశం ఉందని తాజాగా వ్యాఖ్యలు చేశారు. 2020లోనే చైనాతో ఒక గొప్ప వాణిజ్య ఒప్పందం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ గుర్తుచేశారు. రెండు దేశాల మధ్య ట్రేడ్‌వార్ జరుగుతుందన్న ఆందోళనల వేళ ..2వ పేజీలో

## శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాలపై...
# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!!

శ్రీశైలం ఆలయ పరిసరాల్లో అన్యమతస్తుల దుకాణాలు తొలగించొద్దని స్పష్టం

- గతంలో జీవో 425పై ఇచ్చిన స్టే కొనసాగుతుందని తెలిపింది
- స్టే ఉన్నప్పటికీ ఏపీ ప్రభుత్వం మళ్లీ టెండర్లు పిలవడంతో శ్రీశైలం ఆలయ పరిధిలోని కొందరు దుకాణదారులు మరోసారి సుప్రీం కోర్టుకు వెళ్లారు
- సుప్రీంకోర్టులో విచారణ జరగ్గా.. దుకాణాల వేలం టెండర్లను పొరపాటున జారీ చేశాం
- ప్రస్తుతం ఆ ఉత్తర్వులను విత్‌డ్రా చేసుకున్నాం.. : ఏపీ ప్రభుత్వం న్యాయవాది
- ఎలాంటి గందరగోళ పరిస్థితులు లేకుండా శ్రీశైలం టెంపుల్‌తోపాటు స్థానిక అధికారులకు ఉత్తర్వులు ఇస్తామని వివరణ ఇచ్చారు
- జీవో 425 అమలు చేయొద్దని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది
- శ్రీశైలంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించవద్దన్న జీవో నెంబర్ 425పై స్టే కొనసాగుతుంది

2లో





శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. శ్రీశైలం ఆలయ పరిసరాల్లో అన్యమతస్తుల దుకాణాలు తొలగించొద్దని స్పష్టం చేసింది. గతంలో జీవో 425పై ఇచ్చిన స్టే కొనసాగుతుందని తెలిపింది. అసలేంటీ.. శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాల వివాదం?

శ్రీశైలం దేవస్థానం పరిసరాల్లో అన్యమతస్తులకు దుకాణాలు కేటాయించవద్దని 2015లో అప్పటి ఏపీ ప్రభుత్వం జీవో 425 జారీ చేసింది. ఆ జీవోను సవాల్ చేస్తూ పలువురు దుకాణదారులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. జీవో 425పై 2020లో స్టే విధించింది. అయితే.. స్టే ఉన్నప్పటికీ ఏపీ ప్రభుత్వం మళ్లీ టెండర్లు పిలవడంతో శ్రీశైలం ఆలయ పరిధిలోని కొందరు

## శ్రీశైలంలో అన్యమతస్తుల దుకాణాలపై...

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** దుకాణదారులు మరోసారి సుప్రీం కోర్టుకు వెళ్లారు. దాంతో.. సుప్రీంకోర్టులో విచారణ జరగ్గా.. దుకాణాల వేలం టెండర్లను పొరపాటున జారీ చేశామని.. ప్రస్తుతం ఆ ఉత్తర్వులను విత్‌డ్రా చేసుకున్నామని ఏపీ ప్రభుత్వం న్యాయవాది తెలిపారు. దీనికి సంబంధించి ఎలాంటి గందరగోళ పరిస్థితులు లేకుండా శ్రీశైలం టెంపుల్‌తోపాటు స్థానిక అధికారులకు ఉత్తర్వులు ఇస్తామని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. జీవో 425 అమలు చేయొద్దని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలాగే.. శ్రీశైలంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించవద్దన్న జీవో నెంబర్ 425పై స్టే కొనసాగుతుందని తెలిపింది. ఇక..



శ్రీశైలంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించడంపై హిందూ ధార్మిక సంస్థలు గతంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. అన్యమతస్తుల దుకాణాలు వెంటనే తొలగించాలనే డిమాండ్‌తో కూడా ఆందోళనలు చేశాయి. దుకాణాల వేలంలో అన్యమతస్తులు పాల్గొనవద్దని పలు హిందూ సంఘాలు వేలాన్ని కూడా అడ్డుకున్నాయి. దాంతో.. అప్పట్లో ఆ వేలం పాటను అధికారులు నిలిపివేశారు. వివాదం నేపథ్యంలో అన్యమతస్తులకు షాపులు కేటాయించవద్దంటూ ఏపీ ప్రభుత్వం జీవో తీసుకొచ్చింది. ఈ జీవోను దుకాణ దారులు సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో స్టే విధించింది.

## ఏపీ తన వాటాకు మించి

# నీళ్లు వాడుకుంది

**(మొదటిపేజి తరువాయి)** ప్రణాళిక ఇవ్వాలని కోరింది బోర్డు. అయితే రెండు రిజర్వాయర్లలో కలిపి ఉన్నది 94.4 టీఎంసీలు అయితే రెండు రాష్ట్రాలకు కలిపి 158.78 టీఎంసీల నీరెక్కడి నుంచి వస్తుందని రివర్స్‌లో తెలంగాణ లేఖ రాసింది. కేటాయించిన దానికంటే 64 టీఎంసీలు తక్కువగా ఉందని తెలిపింది తెలంగాణ రాష్ట్రం. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రిజర్వాయర్ల నుంచి ఎక్కువగా నీటిని వాడుకోవడం వల్లే ఇలా జరిగిందని వివరించింది. ఉమ్మడి రిజర్వాయర్లలో ఎవరికి ఎన్ని నీళ్లున్నాయో చెప్పకుండా నీటి వినియోగ ప్రణాళిక ఇమ్మని బోర్డు కోరడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ ప్రభుత్వం అభిప్రాయపడింది. తుంగభద్ర, సుంకేశుల, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ, గాజుల దిన్నెలో ఉన్న 51.756 టీఎంసీల నుంచి ఆంధ్రప్రదేశ్ 27.03 టీఎంసీలు వాడుకోవాలి తప్ప ఉమ్మడి రిజర్వాయర్లయిన శ్రీశైలం, సాగర్‌ల నుంచి కాదని పేర్కొంది. ఇప్పటికే 36.67 టీఎంసీలు ఎక్కువగా వాడుకుందని.. వెంటనే తేరుకోవాలంది తెలంగాణ.

## ఈ సంవత్సరం మహా శివరాత్రి ఎప్పుడు..?

**తేదీ సమయం ఇదే..!**

**మహాశివరాత్రి హిందువులకు ఎంతో పవిత్రమైన పండుగ. ఈ పండుగను భగవంతుడు శివునికి అంకితం చేశారు. శివుడు ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా భావించబడతాడు. ఈ రోజున భక్తులు శివుని ప్రత్యేకంగా పూజించి ఆయన కృప పొందాలని ఆరాధిస్తారు. అయితే మహాశివరాత్రి ఈ సంవత్సరం ఫిబ్రవరి 26 లేదా 27 అనే ప్రశ్న అందరిలో తలెత్తుతుంది. మహాశివరాత్రి ఎప్పుడనేది ఇప్పుడు తెలుసుకుందాం.**

శైవ సంప్రదాయం ప్రకారం మహాశివరాత్రి రోజున శివుడు తన దివ్య నృత్యాన్ని చేశారని నమ్ముతారు. ఈ నృత్యం సృష్టి, సంరక్షణ, వినాశనాన్ని సూచిస్తుంది. కొంతమంది పురాణాల



ప్రకారం శివుడు పార్వతీ దేవితో వివాహం చేసుకున్న రోజు ఇదే అని చెబుతారు. ఈ రోజున భక్తులు ఉపవాసం చేస్తారు. మహాదేవుని ఆశీస్సులు పొందేందుకు రాత్రంతా మేల్కొని శివనామస్మరణ చేస్తారు. చాలా మంది భక్తులు ఆలయాలను సందర్శించి శివునికి అభిషేకం చేస్తారు. 2025 లో మహాశివరాత్రి ఫిబ్రవరి 26 బుధవారం నాడు జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు. తెలుగు పంచాంగం ప్రకారం ఈ ఏడాది మాఘ మాసంలోని క్రిష్ణ పక్షంలో చతుర్దశి తిథి అంటే 26 ఫిబ్రవరి 2025 బుధవారం ఉదయం 11:08 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ తిథి మరుసటి రోజు సాయంత్రం ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8:54 గంటలకు ముగుస్తుంది. నిషిత కాల పూజ (అర్ధరాత్రి పూజ) ఫిబ్రవరి 27 న 12:09 AM నుండి 12:59 AM వరకు జరుగుతుంది. ఈ రోజు రాత్రి అర్ధరాత్రి నిషిత కాల పూజ జరుపుకోవడం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. భక్తులు శివలింగాన్ని పాలు, తేనె, గంధం, బిల్వపత్రాలు, పువ్వులతో అభిషేకం చేస్తారు. శివుని సేవ చేయడం వల్ల అన్ని రకాల దోషాలు తొలగి శాంతి కలుగుతుందని నమ్ముతారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయాల్లో శివుడి ఊరేగింపు, హెూమాలు, రుద్రాభిషేకం, కీర్తనలు జరుగుతాయి. భక్తులు రాత్రంతా జాగరణ చేసి భజనలు చేస్తారు. మహాశివరాత్రి రోజున చాలా మంది భక్తులు ఉపవాసాన్ని పాటిస్తారు. పండ్లు, పాలు, తేనె వంటి సాత్విక ఆహారం మాత్రమే తీసుకుంటారు. సాయంత్రం లేదా మరుసటి రోజు ఉదయం ఉపవాస విరమణ చేస్తారు. ఈ పండుగ శివభక్తులకు ఎంతో శక్తిని ఇస్తుంది. భక్తి, విశ్వాసంతో శివుని సేవ చేస్తే అన్ని కష్టాలు తొలగి మోక్షం సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. మహాశివరాత్రి రోజున మనస్సును శుభ్రంగా ఉంచుకుని భగవంతుని ధ్యానం చేయడం ఎంతో మంగళకరం.

## మూడు గంటల్లోనే చెన్నై టు కోల్‌కత్తా..

# జలరవాణాలో నూతన టెక్నాలజీ

**ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం అనేది పెద్ద ప్రహసనంగా మారింది. చాలా మంది ప్రయాణానికి ఎక్కువ సమయం పడుతుందని ఆవేదన చెందుతూ ఉంటారు. అయితే చెన్నైకు సంబంధించిన ఓ స్టార్టప్ కంపెనీ కొత్త టెక్నాలజీ ద్వారా కేవలం రూ.600తో మూడు గంటల్లో చేరుకోవచ్చని చెబుతుంది.**



చెన్నై నుంచి కోల్‌కతాకు కేవలం మూడు గంటల్లో జిప్ ద్వారా ప్రయాణించవచ్చని ఐఐటీ-మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్ మద్దతు ఉన్న ఓ స్టార్టప్ ప్రతినిధులు చెబుతున్నారు. ఏరో ఇండియా 2025 సందర్భంగా వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ ప్రతినిధులు ఈ కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కంపెనీ వింగ్-ఇన్-గ్రౌండ్ క్రాఫ్ట్‌లైన ఎలక్ట్రిక్ సీగ్లైడర్‌ల ద్వారా అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని చెబుతున్నారు. నీటి నుంచి టేకాఫ్ చేసి నాలుగు మీటర్ల ఎత్తులో ఎగరడానికి వీలు కల్పించే డిజైన్‌ను ద్వారా ఇది సాధ్యమనేనని పేర్కొంటున్నారు. కోల్‌కతా నుంచి చెన్నైకి డబ్ల్యూఐజీ క్రాఫ్ట్‌లో ప్రయాణించడానికి 1,600 కి.మీ ప్రయాణానికి సీటుకు కేవలం రూ. 600 మాత్రమే ఖర్చవుతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా టిక్కెట్ ధర తక్కువ ఉండడంతో ఎక్కువ మంది ఇది ఎలా సాధ్యం అంటూ చర్చించుకోవడం విశేషం. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ద్వారా విమానం కంటే 10 రెట్లు మెరుగైన ఇంధన సామర్థ్యంతో ప్రయాణాలు చేయవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఎయిర్‌బస్ ఏ320 లేదా బోయింగ్ 737లో చెన్నై నుంచి కోల్‌కతాకు వెళ్లే విమానం దాదాపు 2.5 నుండి 3 టన్నుల ఏవియేషన్ టర్బైన్ ఇంధనం అవసరం అవుతుంది. అయితే ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధర కొన్ని నగరాల్లో కిలోలీటర్‌కు రూ.95000 నుంచి మరికొన్ని నగరాల్లో రూ.98000 వరకు ఉంటుంది. ముఖ్యంగా డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ఫ్లాట్ డిజైన్ కారణంగా అత్యంత వేగంగా వెళ్లవచ్చు. అలాగే విమానాలు టేకాఫ్ అయిన తర్వాత అధిక ఎత్తుకు ఎగిరిన తర్వాత ప్రయాణిస్తుంది. అయితే డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ టెక్నాలజీ ఎక్కువ ఎత్తు ఎగరాల్సిన అవసరం లేదు. నీటి ఉపరితలం నుంచే ప్రయాణించే సౌకర్యం ఉండడంతో తక్కువ ఇంధన అవసరం అవుతంది. డబ్ల్యూఐజీ క్రాఫ్ట్ ప్రణాళిక ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ఏరో ఇండియాలో డిజైన్ మాత్రమే ప్రదర్శించారు. వాటర్‌ఫ్లై టెక్నాలజీస్ స్టార్టప్ కంపెనీ ఏప్రిల్ 2025 నాటికి 100 కిలోల ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని, ఆ తర్వాత సంవత్సరం చివరిలో ఒక టన్ను ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. వచ్చే ఏడాది నాటికి 20 సీట్ల సామర్థ్యంతో పూర్తి స్థాయి వెర్షన్‌ను ఆశించవచ్చని వాటర్‌ఫ్లై తెలిపింది. ఈ కంపెనీ ప్రస్తుతం ఐఐటీ మద్రాస్ నుంచి గ్రాంట్లను పొందింది.

# చైనాతో అమెరికా డీల్..!!

**(మొదటిపేజి తరువాయి)** అగ్రరాజ్య అధ్యక్షుడి నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన నోటిలో టారిఫ్ పదమే వినిపిస్తోంది. దానికి తగ్గట్టే మిత్రులు, శత్రువులు అనేతేడా లేకుండా అన్ని దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని తేల్చి చెప్పారు. వాణిజ్య లోటును తగ్గించుకోవడం కోసమే ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకునే వస్తువులపై 10 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దానికి చైనా కూడా కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న బొగ్గు, ద్రవీకృత సహజ వాయువుపై (ఎల్ఎన్‌జీ) 15 శాతం సుంకం విధిస్తున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలు చేయనున్నట్లు తెలిపింది. ఇలా ఒకరిపై ఒకరు పరస్పర సుంకాలు విధించుకుంటున్న తరుణంలో ట్రంప్ నుంచి ఈ స్పందన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్థల పురాణం మూలాలతో తవ్వకాలు..

# బయటపడింది చూసి షాక్..!

ఆలయం నిర్మాణం.. మూలాల తాలూకు వివరాలన్నీ స్థలపురాణంలో ఉన్న విషయాన్ని స్థానికులు పురావస్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంలో తవ్వకాలు జరిపిన ఆర్కియాలజీ అధికారులకు అబ్బురపరిచే నిర్మాణాలు బయటపడ్డాయి. పురాతన నిర్మాణాలకు సంబంధించిన సమాచారంతో తవ్వకాలు జరిపితే మరోసారి చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు బయటపడ్డాయి. తమిళనాడులో చోళులు పల్లవుల పరిపాలనలో అద్భుతమైన కళాఖండాల నిర్మాణం జరిగింది. దక్షిణాదిన తమిళనాడులో ఎక్కువగా ఈ పురాతన కట్టడాలు ఆలయాలు ఎక్కువగా ఉన్న విషయం తెలిసిందే..! వేల సంవత్సరాల క్రితం జరిగిన ఆ నిర్మాణాలు ఇప్పటికీ చాలా చోట్ల చెక్కుచెదరకుండా నాటి కళా వైభవాన్ని చాటి చెబుతున్నాయి. అప్పట్లో ఎలాంటి సాంకేతికత లేకుండా జరిగిన నిర్మాణాలు ఇప్పటికీ అబ్బురపరుస్తూ ఉంటాయి. తమిళనాడులో ఇటీవల కాలంలో పురావస్తు శాఖ అధికారులు జరిపిన తవ్వకాల్లో చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు అనేకం బయటపడ్డాయి. చరిత్రలో తెలిపిన వివరాల ప్రకారం జరిపిన తవ్వకాల్లో వాటి అవశేషాలను గుర్తించిన ఆర్కియాలజీ అధికారులు వాటిపై ఇంకా పరిశోధనలు సాగిస్తూనే ఉన్నారు. తాజాగా ఇలాంటి పురాతన నిర్మాణాలకు సంబంధించిన సమాచారంతో తవ్వకాలు జరిపితే మరోసారి చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లు బయటపడ్డాయి. తిరువళ్లూరు సమీపంలో చోళుల కాలంలో నిర్మించిన మురుగన్ ఆలయంలో ఒక సొరంగం



ఉన్నట్లు పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. తవ్వకాల్లో బయటపడ్డ ఈ సొరంగంపై తమిళనాడు లో ఆసక్తిగా మారింది. తిరువళ్లూరుకు సమీపంలో ఉన్న పట్టరైపెరుమంతూర్‌లో కులుత్తుంగ చోళరాజుల పాలనలో నిర్మించిన ప్రాచీన మురుగన్ ఆలయం ఉంది. ఈ ఆలయం పదవ శతాబ్దానికి చెందినదిగా స్థలపురాణంలో ఉంది. తిరువళ్లూరు జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ముఖ్యమైన రోజులలో ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. అయితే, చెన్నై-తిరుపతి జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా ఆలయ ప్రాంతంలో కొంతభాగం కూల్చివేయాలని అధికారులు ప్రతిపాదించారు. అధికారుల నిర్ణయంతో విభేదించిన స్థానికులు ఎంతో ప్రాచీనమైన ఈ ఆలయాన్ని రక్షించాలని, ఆలయానికి సంబంధించి సొరంగ మార్గాలు ఉన్నాయని, గుప్త నిధులు ఉన్నాయని, ఈ ఆలయాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరారు. అనేక సందర్భాల్లో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేశారు. దీంతో కరుణించిన అధికారులు తవ్వకాలు చేపట్టారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు తిరువల్లూరు జిల్లా పురావస్తు శాఖ ఇన్స్‌పెక్టర్ లోకనాథన్ ఆధ్వర్యంలో అధికారులు ఆలయాన్ని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. సుబ్రహ్మణ్య స్వామి(మురుగన్) రాతి విగ్రహం ఉన్న ఆలయంలో తనిఖీలు చేసిన అధికారులు, లోపల ఒక సొరంగ మార్గం ఉందని గుర్తించారు. ఈ మార్గం తిరువేలంగాడులోని ప్రాచీన శివాలయం వరకు ఉంటుందని స్థల పురాణంలో ఉండడంతో ఈ సొరంగ మార్గం ఎక్కడి వరకు ఉంది అనే విషయంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు అధికారులు. సొరంగ మార్గం బయటపడ్డ విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు ఆలయానికి పోటెత్తారు. గతంలో పట్టరైపెరుమంథూర్ ప్రాంతంలో ఇప్పటికే మూడు దశల వారీగా పురావస్తు అధికారులు తవ్వకాలు జరపడంతో 1000 కి పైగా పురాతన శకలాలు, శిల్ప సంపద బయటపడ్డాయి. ఈ ప్రాంతంలో చోళుల కాలంలో రాతితో నిర్మించిన బావి తమిళుల చరిత్రను తెలుపుతోందని చరిత్రకారులు అంటున్నారు.

## దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం కలిగిన

# ఆలయంగా యాదగిరిగుట్ట

**ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. 23న సుదర్శన లక్ష్మీనరసింహ దివ్య విమాన స్వర్ణ గోపురం మహాకుంభాభిషేక ప్రతిష్టా మహెూత్సవం జరుగుతుంది.**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ స్వర్ణ విమానావిష్కరణకు మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవాలు స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహ



వాచనం, రక్షాబంధనం పూజలతో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సం గ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హెూమం జరుగుతుంది. హెూమాలు, జపాలు, హవనాలు, వేదాలు, పారాయణాలతో పాంచనారసివుడి ఆలయంలో ఆధ్యాత్మికత ఉట్టి పడుతోంది. మరో నాలుగు రోజుల పాటు వానమామలై మఠం 31వ పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్వికులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురం కలిగిన ఆలయంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నిలువనుంది. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో 'విమాన గోపురం' బంగారు పూతను ఆవిష్కరించడానికి ఐదు రోజుల ' కుంభాభిషేకం ', ప్రతిష్ఠాపన ఉత్సవం బుధవారం ప్రారంభమైంది. పూర్తయిన తర్వాత, యాదగిరిగుట్ట ఆలయం దేశంలోనే ఎత్తైన బంగారు పూతతో కూడిన విమాన గోపురం అవుతుంది. ఇది టిటిడి 33 అడుగుల నిర్మాణంతో పోలిస్తే 55 అడుగుల ఎత్తు ఉంటుంది. కాగా ఈ నెల 23న ఉదయం 11.54 గంటలకు 108 కలశాలతో సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠామహెూత్సవం నిర్వహించనున్నారు. ఈ సంప్రోక్షణ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు హాజరుకానున్నారని ఆలయ అధికారులు చెబుతున్నారు. రాబోయే MLC ఎన్నికల దృష్ట్యా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి అనుమతి కోరుతూ ఆలయ పరిపాలన విభాగం ఎన్నికల కమిషన్‌కు లేఖ రాసింది. స్వర్ణమయమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పంచతల విమాన గోపురం బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులకు ఆకర్షణీయంగా కనువిందు చేయనుంది. దాదాపు రూ. 70 కోట్ల వ్యయంతో జరిగిన బంగారు పూత పనిలో దాదాపు 66 కిలోల బంగారం ఉపయోగించినట్లు తెలిసింది.

## ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకార వేడుకలో మోదీ, పవన్ మధ్య

# ఆసక్తికర సంభాషణ

**ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార వేదికగా మోదీ, పవన్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. హిమాలయాలకు వెళ్లే ఆలోచన ఏమైనా ఉందా అని పవన్‌ను అడిగారు మోదీ. దీంతో హిమాలయాలకు వెళ్లడానికి ఇంకా టైమ్ ఉందని చెప్పానన్నారు పవన్. పవన్ దీక్షా వస్త్రాలు ధరించి ఉండటంతో సరదాగా మాట్లాడినట్టు చెబుతున్నారు.**

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఓ ఆసకక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరదా



సంభాషణ. ఏపీ డిప్యూటీ సీఎం ఆహార్యం, వేషధారణ చూసిన మోదీ.. హిమాలయాలకు వెళ్తున్నా రా పవన్..? అని ప్రశ్నించారు. దాంతో అక్కడే ఉన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహా ఎన్డీయే నేతలంతా విరగబడి నవ్విన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. -ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీకి నాలుగో మహిళా సీఎంగా.. ఓవరాల్‌గా 9వ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రాజ్ సింగ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. -రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంలు హాజరయ్యారు. -ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల BJP అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ CMగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ CM ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి MLAగా గెలిచినా రేఖా గుప్తా వైపే BJP అధిష్టానం మొగ్గుచూపింది. ఢిల్లీలో నవశకం ప్రారంభమైందన్నారు ఏపీ సీఎం చంద్రబాబు. ఇప్పటి నుంచి అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

## ట్రంప్‌నకు గట్టి దెబ్బ.. కోడిగుడ్లు దొరక్క అమెరికన్ల అవస్థలు..!

అమెరికా ప్రస్తుతం తీవ్రమైన కోడి గుడ్ల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బర్డ్ ఫ్లూ వ్యాప్తి లక్షలాది కోళ్ల మరణానికి దారితీసింది. దీనివల్ల గుడ్ల ధరలు ఆకాశాన్ని అంటాయి.



సూపర్ మార్కెట్లు గుడ్ల కొనుగోలుపై ఆంక్షలు విధిస్తున్నాయి. రెస్టారెంట్ యజమానులు తమ మెనూలలో మార్పులు చేయవలసి వస్తుంది. ఈ సంక్షోభం మధ్య, టర్కీ అమెరికాకు 15,000 టన్నుల గుడ్లు సరఫరా చేయాలని నిర్ణయించింది. ఈ ఎగుమతి ప్రక్రియ ప్రారంభమైంది. జూలై వరకు కొనసాగుతుందని టర్కియేస్ ఎగ్ ప్రొడ్యూసర్స్ సెంట్రల్ యూనియన్ చైర్మన్ తెలిపారు. ఈ మొత్తం సరఫరాను రెండు టర్కిష్ కంపెనీలు నిర్వహిస్తాయి. మొత్తం 700 కంటైనర్ల గుడ్లను అమెరికాకు పంపనున్నారు. 2022 నుండి అమెరికాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి కొనసాగుతోంది. ఇప్పటివరకు 162 మిలియన్లకు పైగా అంటే 16.2 కోట్ల కోళ్లు, టర్కీలు, ఇతర పక్షులు దీని బారిన పడ్డాయి. ఇటీవలి కేసుల్లో అకస్మాత్తుగా పెరుగుదల నమోదు చేసుకుంది. ఇది గుడ్ల కొరతను మరింత తీవ్రతరం చేసింది. ఈ వ్యాధిని నియంత్రించడానికి %ఖూ% వ్యవసాయ శాఖ ఒక వ్యాక్సిన్‌ను తయారు చేసే పనిలో పడింది. గుడ్ల కొరతను తీర్చడానికి, అమెరికా తుర్కియే వంటి దేశాల నుండి గుడ్లను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా టర్కీ దాదాపు 26 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 216 కోట్లు సంపాదిస్తుంది. ప్రపంచంలోని టాప్ 10 గుడ్లు ఎగుమతి చేసే దేశాలలో టర్కియే ఇప్పటికే ఉంది. ఇదిలావుంటే, బర్డ్ ఫ్లూ ప్రభావం ఇలాగే కొనసాగితే, అమెరికా మరిన్ని గుడ్లను దిగుమతి చేసుకోవాల్సి రావచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే, అమెరికా వ్యవసాయ శాఖ ప్రస్తుతం ఈ అంశంపై వ్యాఖ్యానించడం మానేసింది. అయితే, టర్కీ నుండి వచ్చే గుడ్లు అమెరికాకు ఉపశమనం కలిగించవచ్చు, అయితే ఈ సంక్షోభం బర్డ్ ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్లు మొత్తం ఆహార సరఫరాను ఎలా ప్రభావితం చేస్తాయో కూడా చూపిస్తుంది.

### రీ సర్వేలను పర్యవేక్షించిన...

# జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**ఇందుకూరుపేట ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మండలం ముదివర్తి పాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ గురువారం ప్రభుత్వం తలపెట్టిన రీ సర్వే ప్రాధాన్యత క్రమంలో





అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులతో చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలాలలో రీ సర్వే జరిపినట్లు తెలిపారు. రీ సర్వేలో ముందుగా బౌండరీస్ నిర్ణయించి ఆ తర్వాత రైతుల అభిప్రాయాలు గ్రామసభల నిర్ణయాల ద్వారా భూ కొలతలు నిర్ణయిస్తామని తెలిపారు. సాధ్యమైనంత వరకు రైతుల ప్రయోజనం దృష్టిలో పెట్టుకొని రీ సర్వే జరుగుతుందన్నారు కోర్టు వివాదాలు కుటుంబ తగాదాలు తప్ప మిగిలినవి పరిష్కారమవుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు సర్వే ఏడి నాగ శేఖర్, నెల్లూరు డి ఐ ఓ ఎస్ సత్యనారాయణరెడ్డి, తహసిల్దార్ టి వి ఎం కృష్ణ ప్రసాద్ ఆర్ ఎస్ డి టి శివప్రసాద్ ఎమ్మెస్ హరినాథ్ ఎమ్మార్ఐ విద్యాసాగర్,వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే.ఎస్.లక్ష్మణరావును గెలిపించండి

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి పెడన 20సూర్య న్యూస్ :** ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నికరంగా, నిజాయితీగా పోరాడే



పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు ను ఎమ్మెల్సీ గా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పిలుపునిచ్చారు. గేయనంద్ నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కారణంగా 32వేల ఉపాధ్యాయ పోస్టులు, 12,247 పాఠశాలలు తగ్గిపోయా యని తెలిపారు. సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయ పోస్టులను తగ్గిస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. భవిష్యత్ విద్యా రంగంపై ప్రభుత్వ తీరు ఆందోళన కలిగిస్తోం దన్నారు. మరో వైపు ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు లేవని, వారి హక్కులను పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు సామాజికభద్రత అవసరమన్నారు. అందుకోసం పిడిఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. ప్రధానంగా పిడిఎఫ్ అభ్యర్థులు 18 ఏళ్ల కాలంలో 14 మంది మన రాష్ట్రం నుంచి ఎన్నిక కావడం దేశ చరిత్రలో నిలిచిపోయే విషయమన్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల సహకారంతో పోటీ చేస్తారని తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇండిపెండెంట్‌గా ఉంటారు తప్ప ఏ రాజకీయ పార్టీలకూ వత్తాసు పలకడం, పార్టీలు మారిపోవడం జరగదని తెలిపారు. ఎవరైతే ప్రజలు గెలిపిస్తారో వారి ప్రతినిధిగా మాత్రమే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ఉంటారన్నారు. గత 12 ఏళ్లలో విద్యారంగంలో ఉపాధ్యాయ సమస్యలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు పరిష్కారం అయ్యాయంటే శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ఫలితమేనని గుర్తు చేశారు. విలువలకు, మంచికి, మానవత్వానికి నిలువటద్దంగా నిలిచే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పీడీఎఫ్ ఎమ్మెల్సీ గేయానంద్, బందరు సిఐటియు జిల్లా నాయకులు టి చంద్రపాల్, పెడన మండల సిఐటియు కార్యదర్శి పంచల నరసింహారావు, టౌన్ సిఐటియు నాయకులు వాసా గంగాధరరావు పాల్గొన్నారు.

### బందరు రైతు బజారు ను తనిఖీ చేసిన

## మార్కెటింగ్ ఏడి నిత్యానందం



**మచిలీపట్నం ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** రైతు బజారు ను తనిఖీ చేసి రైతు బజార్ లో దుకాణాల్లో కాటాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు రైతు బజార్లో నడవడానికి కూడా లేకుండా అస్తవ్యస్తంగా రోడ్డుపైనే పోసి దుకాణాలు నిర్వహిస్తున్న తీరు పట్ల రైతు బజార్ ఎస్టేట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మార్కెటింగ్ ఏడి నిత్యానందం.

### సైబర్ నేరాల పట్ల....

## జాగ్రత్త వహించండి

**మంత్రాలయం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలోని జడ్పీ హెచ్ హైస్కూల్లోని విద్యార్థులకు గురువారం సైబర్ నేరాల పట్ల



అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా మంత్రాలయం సిఐ రామాంజులు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు హైస్కూల్లోని విద్యార్థుల తో మాట్లాడుతూ లోన్ యాప్స్, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యాశ కు పోయి మోసపోవద్ద ని తెలిపారు. తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్ద ని ఓటిపిలు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరాల మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీసులకు కంప్లీట్ చేయాలని సూచించారు. లేదా 1930 కూ కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మంత్రాలయం సిఐ రామాంజులు, విద్యార్థులు టీచర్లు పాల్గొన్నారు.

# కోట్లతో కుచ్చుటోపీ...!

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు తెలిసే జరిగిందా.?
- అప్పిచ్చిన బాధితులకే నోటీసులు
- రామా- లక్ష్మణా.! భక్షిస్తారా.. రక్షిస్తారా..?
- మాట మారుస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్..!
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- న్యాయం కోసం కుటుంబాలతో రోడ్లకేందుకు సిద్ధం

**మణుగూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** కిరాణా మర్చట్ వ్యాపారులు మాయమాటలతో కోట్లు కూడబెట్టుకొని



అప్పీచునోళ్ళకు కుచ్చుటోపీ పెట్టి పరారైయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గీదా రాము, లక్ష్మణ్ అనే బ్రదర్స్ మణుగూరు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస కిరాణా జనరల్ స్టోర్స్ వ్యాపారం చేసేవారు. అందరితో కలివిడిగా ఉంటూ మాయమాటలతో సొంతవారి దగ్గర వడ్డీలు చెల్లిస్తామని, అవసరాలకు అందిస్తామని అప్పుగా లక్షలు తీసుకున్నారు. పట్టణంలో కూడా వారికి పరిచయం ఉన్న పలువురి దగ్గర ఫైనాన్స్, చిట్టీలు కట్టి అన్నింటినీ కూడా బెట్టుకొని బినామీ పేర్లతో కోట్లు జమ చేసినట్లు తెలుస్తోంది. అనుమానం రాకుండా అప్పీచునోళ్ళకు రెండు మూడు నెలలు వడ్డీలను చెల్లించారు. తర్వాత వడ్డీ చెల్లించడం లేదని అడిగితే చిట్టీలు పాడుకున్నాం అవి రాగానే చెల్లిస్తామని సంవత్సరం కాలంగా వెళ్లదీస్తూ వచ్చారు. చివరకు మొత్తంగా రూ.2కోట్లు పైగా కూడా బెట్టుకొని ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో ఉడయించారు.

**ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు తెలిసే జరిగిందా.?...** మణుగూరు పట్టణంలో ఏ వ్యాపారం చేయాలన్నా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆశీస్సులు కావాల్సిందే. పట్టణంలోని ఏ వ్యాపారికైనా అంటే క్లాత్ దుకాణాలకు తప్ప మిగతా అన్ని వ్యాపార రంగాల్లో ఉన్న షాపులకు సామగ్రి వెళుతోంది. వ్యాపార లావాదేవీల గురించి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కే ఎక్కువ గా తెలుస్తోంది. అలాంటిది కిరాణా మర్చంట్ నడిపిస్తున్న గీదా రాము-లక్ష్మణ్ ల బిజినెస్, లావాదేవీల గురించి వారికి తెలియదా.. అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఐపి పెట్టి తిరిగి వచ్చిన వారు అనతి కాలంలోనే కోట్లకు పడగలేత్తుతున్నారు. ఇలాంటి ఘటనలు మణుగూరులో నిత్యకృతమవుతున్నాయి. ఐపి పెట్టె వారు ముందుగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు సమాచారం అందిస్తారనే చర్చ అందరిలో నడుస్తుంది. వారికి తెలిసి జరిగిందా.? తెలిస్తే బాధితులకు న్యాయం చేస్తారా.? రామా..





లక్ష్మణులు రక్షిస్తారా.? భక్షిస్తారా..? అనేది వేల డాలర్ల ప్రశ్నగా బాధితుల దగ్గర మిగిలిపోయింది.

**పూర్తిగా న్యాయం జరుగుతుందా..?..** అప్పులు ఇచ్చిన బాధితులకు పూర్తిగా న్యాయం జరుగుతుందా..?శకుని మామా వలలో పడతారా.? అనే సందేహం బాధితుల్లో మొదలుతోంది. రూ.2. కోట్లు కూడా బెట్టుకొని పరారైన రామ-లక్ష్మణుల ఆస్తులు విక్రయించి భాదితులకు న్యాయం చేయాలని త్రీమూర్తులు నిర్ణయించారు. ఐపి పెట్టిన వారి ఆస్తులు విక్రయించి వచ్చిన సొమ్మును ఎట్లా చెల్లిస్తారని భాదితులు అంతర్మథనంలో పడిపోయారు. అప్పులు ఇచ్చిన అసలు వారిని పక్కదోవ పట్టించేందుకు కోసరు బాధితులను తెరముందుకు తీసుకువచ్చి కోసరకే ఎక్కువ చెల్లించి డ్రామా చేస్తారని చర్చించుకుంటున్నారు. రామా-లక్ష్మణుల మామా శకుని కంటే జిమ్ముకులు చేస్తారని పలువురు ఆరోపిస్తున్నారు.

**అడ్డుగా నిలుస్తున్న శకుని మామా..!..** రామ-లక్ష్మణులకు అప్పులిచ్చిన వాళ్లకు శకుని మామా అడ్డుగా నిలుస్తున్నారు. అప్పులు ఇచ్చినోళ్ళకే అడ్వకేట్ నుండి నోటీసులు ఇంటికి పంపించారు. పది సంవత్సరాల వరకు నా పై వత్తిడి తేవద్దు. వెలుసుబాటు చూసుకొని అప్పులు ఇచ్చిన వారందరికి చెల్లిస్తామని నోటీసులలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. దీంతో బాధితులు ఆందోళన చెందుతూ రామ-లక్ష్మణులు వ్యాపారం చేసే కిరాణా మర్చంట్ దగ్గరకు రాగానే ఇంటికి, షాపుకు తాళాలు వేసి ఉండడంతో బాధితులు లబోదిబోమంటు కన్నీటి పర్వతమయ్యారు. రామ-లక్ష్మణులకు మామా.. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముఖ్యులైన ఓ.. ప్రముఖ వ్యాపారి దుకాణం ముందు భాదితులు ఆందోళనలు చేపట్టారు. దీనితో ఆయన తనదైన శైలిలో వ్యవహారాన్ని ముందుకు వెనుకకు కదలకుండా మలుపులు తిప్పుతున్నారు. దీనికి తోడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ముఖ్యులుగా ఉన్న త్రీమూర్తులను కూడా భాదితులు కలిసి న్యాయం చేయాలని వేడుకోవడంతో ఆ





రోజు వరకు భాదితులకు మమా అనిపించి పక్కకు తప్పుకున్నారు. భాదితులు త్రీ మూర్తులను తమ విషయం ఏమైదని గట్టిగా మండలించడంతో ఆ మూడు చేతులు భాదితులకు ఆకాశమే దిక్కుగా చూపడంతో చేసేది ఏమి అర్థం గాక లబోదిబోమంటు పోలీసులను ఆశ్రయించి తమ గోడును వెళ్లబుచుకున్నారు. మరో వైపు పోలీసులు కూడా విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేస్తామని చెప్పడంతో భాదితులు కూడా వెనుతిరిగారు. ఇటు పోలీసులు, పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు తమకు న్యాయం చేస్తారని భాదితులు ఎదురు చూస్తున్నారు. మరుసటి రోజు బాధితులు మామా దగ్గరకు వెళ్లి ఏమైందని అడిగిన వెంటనే నాకు ఏమి తెలియదని ప్లేట్ పిరాయించాడు. పోలీసులకు రివర్స్ పిర్యాదు చేసేందుకు వెళ్ళాడు. అక్కడ కూడా చేదు అనుభవం ఎదురైంది. పోలీసులు కూడా భాదితులకు న్యాయం చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. రెండు రోజుల్లో రామ-లక్ష్మణులు ఎక్కడ ఉన్నా వారిని పిలిపించి భాదితులకు న్యాయం చేయాలని సిఐ గట్టిగా హెచ్చరించడంతో చేసేది లేక మామా ఒప్పుకున్నారు. ఈ రెండు రోజుల్లో న్యాయం చేయక పోతే మామా దుకాణం ముందు బాధితులు కుటుంబ సభ్యుల తో న్యాయం జరిగే వరకు టెంట్ వేసి రోజుకో నిరసన కార్యక్రమం తెలుపుతామని హెచ్చరికలు జారిచేసినట్లు తెలుస్తోంది.

## 45వ డివిజన్లో అక్రమ నిర్మాణం..!

- విఎంసి ఆదాయానికి గండి కొడుతున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్
- టౌన్ ప్లానింగ్ ను మోసం చేస్తున్న సిటీ ప్లానర్
- కమర్షియల్ గా నిర్మాణం ప్లాన్ కి 20 లక్షలు ఎగవేత..
- కార్పొరేషన్ ను మాయ చేస్తున్న సిటీ ప్లానర్,బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పై మున్సిపల్ కమిషనర్ స్పందించి కార్పొరేషన్ ని మాయ చేస్తున్న అధికారులపైచర్యలు తీసుకోవాలి..

**విజయవాడ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** విజయవాడ విద్యాధరపురం 45 డివిజన్ బైపాస్ రోడ్డు అనుకుని కమర్షియల్ గా ఓ అక్రమ నిర్మాణం చేపట్టారు, ఈ అక్రమ నిర్మాణానికి



ప్లాన్ పెట్టాలంటే 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. సిటీ ప్లానర్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ వారి దగ్గర నుండి అధిక మొత్తంలో అందుకొని ఈ అక్రమ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనీ ప్రచారం జరుగుతుంది. ప్లానింగ్ సెక్రటరీ అనూహ్య నీ వివరణ అడగ్గా సుమారుగా నెలరోజుల క్రితం అప్లికేషన్ కి డబ్బులు కట్టారని, ప్లాన్ అప్రూవ్ చేయలేదని వారి దగ్గర ప్లాన్ కి డబ్బులు కట్టే అంత ఆర్థిక స్తోమత లేదని, ఈలోపు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ నిర్మాణం చేపట్టుకోమన్నారని, నిర్మాణం పూర్తయిన తరువాత వారి వ్యాపారం చేసుకున్న తర్వాత ప్లాన్ కు డబ్బులు కడతారని వివరణ ఇచ్చారు. విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఎప్పటికైనా స్పందించి సిటీ ప్లానర్, మరియు బిల్డింగ్ ఇన్స్పెక్టర్, ప్లానింగ్ సెక్రటరీల పై చర్యలు చేపట్టి మీ నిజాయితీని నిరూపించుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

### కేంద్ర బడ్జెట్ పై వ్యవసాయ...

## కార్మిక సంఘం రాస్తోరోకో

**గోరంట్ల ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మండల కేంద్రం కనకదాసు విగ్రహం వద్ద హిందూపురం కదిరి ప్రధాన రహదారి పై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన



నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ కొండా వెంకటేశులు అధ్యక్ష తన రాస్తోరోకో నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యు లు స్వర్ణలత మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వెనుకబడిన ప్రాంతం , వలసలు , రైతులు , వ్యవసాయ కూలీలు గిట్టుబాటు ధరలు , ఆత్మహత్యలు జరుగుతున్న ప్రాంతం. జిల్లా ప్రజానికం కేంద్ర బడ్జెట్ ద్వారా జిల్లాను ఆదుకుంటుంది అని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ జిల్లా ప్రజానీకాన్ని నిలువెత్తు మోసం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై పునరాలోచించి వ్యవసాయం , ఉపాధి , విద్య, వైద్యం , పేదల రాయితీలు , ఆహార సబ్సిడీలు పై నిధులు పెంచాలని రాస్తోరోకో ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గోరంట్ల ఎస్సై బాలాజీ నాయక్ బృందంతో కలిసి రాస్తోరోకో ప్రాంతానికి చేరుకొని రాస్తోరోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అంజనాదేవి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ముత్యాలప్ప , వెంకట లక్ష్మమ్మ , మహిళా సంఘం ఉషా , స్థానికులు నంజుండప్ప , ఆంజనేయులు , ప్రదీప్ , గంగాధర్ , రత్నమ్మ , శోభ , అనసూయమ్మ , రామాంజినమ్మ , వెంకటమ్మ , రాజేశ్వరి , సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నల్లమల మార్గం..భక్తజన పరవశం

**నల్లమల అటవీప్రాంతంలో పాదయాత్రగా వస్తున్న భక్తులు...క్షేత్రపరిధిలో చలువ పందిర్ల కింద సేదతీరుతున్న భక్తులు**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :**

ఓం హరోం హరా, శంభో శంకరా, ఓం నమశివాయ అంటూ











భక్తుల శివనామ స్మరణతో నల్లమల గిరులు మారుమోగుతున్నాయి. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైల మల్లన్న చెంతకు పాదయాత్రగా భక్తులు ఆటవీ మార్గంలో చేరుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల రెండవ రోజు గురువారం రోజున పలువురు శివస్వాములు, సాధారణ భక్తులు నల్లమలలో పాదయాత్ర చేసుకుంటూ శ్రీగిరి చేరుకున్నారు. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర అక్కడి నుంచి గోసాయి కట్ట వీరాంజనేయస్వామి గుడి, నాగ లూటి వీరభద్రస్వామి దేవాలయం, దామెర్లకుంట, పెద్దచెరువు, మఠం బావి, భీమునికొలను, అక్కడి నుంచి హఠకేశ్వరం, సాక్షి గణపతి మీదుగా శ్రీశైలం చేరుకుంటారు. మొత్తం నల్లమల అటవీప్రాంతంలో నడవాల్సి ఉంటుంది. కొండలు, గుట్టలు, వాగులు, వంకలలో నడుచుకుంటూ శ్రీశైలం చేరుకుంటారు. వృద్ధులు, మహిళలు సైతం అటవీప్రాంతంలో మొత్తం 40కిలోమీటర్లు పాదయాత్రగా శ్రీగిరికి చేరుకుంటున్నారు.

**దేవస్థాన ఏర్పాట్లు:-** పాదయాత్రగా తరివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. కైలాసద్వారం నుంచి భీమునికొలను మెట్ల మార్గం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేస్తుంది. అలాగే పెద్దచెరువు, నాగలూటి, మఠం బావి ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. కైలాస ద్వారం వద్ద భక్తులు సేదతీరేందుకు భారీ షెడ్డు ఏర్పాటు చేశారు. తాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. అలాగే దేవస్థానం అన్నప్రసాద భవనం నుంచి పాదయాత్ర భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. కైలాస ద్వారం వద్ద జనరేటర్ సహాయంతో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు.

## ఏర్పాట్లను పరిశీలించిన...
# దేవదాయశాఖ కార్యదర్శి

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను గురువారం రోజున రాష్ట్ర దేవదాయశాఖ కార్యదర్శి వాడరేవు వినయ్ చంద్



పరిశీలించారు. సర్వదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శన క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లు మొదలైన వాటిని కార్యదర్శివారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల రద్దీకి తగినట్లుగా ఆయా ఏర్పాట్లు ఉండాల న్నారు. క్యూలైన్ల నిర్వహణ పూర్తి ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. ఉన్నతాధికారులు నిరంతరం క్యూలైన్ల నిర్వహణను పరిశీలిస్తుండాలన్నారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు విధంగా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్సో వేచివుండే భక్తులకు మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు క్రమం తప్పకుండా అందిస్తుండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాటలు లేకుండా ఉండేందుకు తగు విధంగా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆదేవిధంగా క్యూకాంప్లెక్సులో ప్రత్యేకంగా ప్రథమిచికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కేంద్రంలో ఆక్సిజన్ సిలిండర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రథమచికిత్స కేంద్రం వద్ద నిరంతరం వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. క్యూలైన్లలో తగినంత మేరకు లైటింగు ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవిధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా చెత్తచెదారాలు ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శౌచాలయాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. శౌచాలయాల వద్ద నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు శౌచాలయాల శుభ్రతను పర్యవేక్షిస్తుండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైన అన్నిచోట్ల కూడా సమాచార బోర్డులు, సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్, కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య న్యూస్ కథనానికి విశేష స్పందన

### రైల్వే కోడూర్ ప్రభుత్వ వైద్యశాలలో ఇన్సులిన్ కొరత శీర్షికకు స్పందన

### ప్రజలకు అందుబాటులోకి ఇన్సులిన్





రైల్వే కోడూరు కోడూరు ప్రభుత్వ వైద్యశాలలో

ఇన్సులిన్ కొరత

అన్ని సేవలు అందుతున్నాయంటూ పలువురి ప్రశంసలు

నిత్యజీవితంలో స్నేహితుడిగా మారిన చక్కెర వ్యాధికి మందుల కొరత

రైల్వే కోడూరు జనవరి 30 సూర్య న్యూస్: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓవైపు ఆరోగ్య సేవలు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామంటూ వైద్యాధికారులు చెబుతున్నప్పటికీ మన నిత్యజీవితంలో ఒక స్నేహితుడుగా భాగమైన చక్కర వ్యాధికి మాత్రం మందుల కొరత ఏర్పడి రైల్వే కోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం కేరాఫ్ అడ్రస్ గా మారి పేద రోగులకు నిరాశ ఎదురవుతున్న సంఘటన ఎన్నో చూస్తున్నాం. వివరాల్లోకెళితే గత ప్రభుత్వంలో రైల్వే కోడూరు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆసుపత్రి భవనాన్ని ఎట్టకేలకు కొన్ని సందిగ్ధ ఘటనల మధ్య ప్రారంభమైతే అయింది. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఒక స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారు అయితే చంద్రుడికి మచ్చలాగా మన రైల్వే కోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చక్కెర వ్యాధి రోగులకు మందులు లేకపోవడం శోచనీయంగా మారడం విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి పేద రోగులపై దృష్టి సారించి ఎంతో ఖరీదైన మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రైల్వే కోడూరు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

సూర్య www.suryavelugu.in 31 Jan 2025 - Page 9

**రైల్వేకోడూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ప్రభుత్వ వైద్యశాలలో ఇన్సులిన్ కొరత అని సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో ఇటీవల ప్రచురించిన కథనానికి ఎట్టకేలకు స్పందించి వైద్యాధికారులు రైల్వే కోడూరు సామాజిక ఆరోగ్యకేంద్రంలోకి చక్కెర వ్యాధి కి ఇన్సులిన్ ని అందుబా టులోనికి తీసుకువచ్చారు. ఈ విషయంపై సూర్యా వెలుగు ప్రతినిధి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించగా ఇన్సులిన్ అందుబాటు లోకి వచ్చిందని షుగర్ వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకోవాలని సంబంధిత అధికారులు సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక పత్రికకి ద్వారా ప్రజలకు తెలియజేశారు.

## ఉపాధ్యాయ ఉద్యోగాలను వెంటనే
# భర్తీ చేయాలి:ఏఐవైఎఫ్

**దేవనకొండ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ విడుదల




చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు బి.రవికుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు మెగా డీఎస్సీ కాదు కదా మినీ డీఎస్సీ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ ఉద్యోగాలను మెగా డీఎస్సీ నిర్వహించి వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు శంకర్,నరేష్, నబిరసూల్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల ఉప ఎన్నిక ఖాయం..!

### పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

### వైఎస్ జగన్ సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాడు:తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**వేంపల్లె ఫిబ్రవరి20సూర్య న్యూస్:** ప్రస్తుత పరిణామాల దృష్ట్యా పులివెందుల ఉప ఎన్నిక రావడం ఖాయమని తెలుగుదేశంపార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మా రెడ్డి




రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ వివేకా హత్య కేసు, షర్మిల, కుటుంబ, వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నట్లు తెలిపారు. తాను, తన స్నేహితుడు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఏ కార్యకర్త ఇబ్బంది పడకుండా చూసుకోంటామన్నారు. ఇద్దరం కలిసి టిడిపి బలోపేతానికి, పులివెందుల నియోజకవర్గ0 అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత వైకాపా పాలనలో జగన్ తప్పిదాల వల్ల అనేక సమస్యలు ఉన్నాయని, వీటన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి మద్దతు పలికి...
# భారీ మెజారిటీతో గెలిపించండి

**పోలవరం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నియోజకవర్గ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పుచ్చ విజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 9 నెలల్లో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 27నజరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కి గ్రాడ్యుయేట్లు మద్దతు పలికి గెలిపించాలన్నారు. పుచ్చ విజయకుమార్ మాట్లాడుతూ కూటమి నాయకులు, కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలనిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని పోలవరం





నియోజకవర్గం పట్టభద్రుల మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మన కోటమి ప్రభుత్వ ఏర్పడిన 9 నెలల్లో తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వ పాలకులు నిరుద్యోగులకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని మన ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని నియోజకవర్గ కూటమి పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కొరకు ఎలా అయితే కష్టపడ్డా రో అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం మనం అందరం కష్టపడి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి రవి, మండల జనసేన ప్రెసిడెంట్ పసుపులేటి రాము, పోలవరం పరిశీలకులు వెంకటనారాయణ, చిర్రి వెంకటేశ్వరరావు మండల %చీణూ% కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో
# అల్పాహారం మరియు అన్నదాన కార్యక్రమం

**తాళ్ళపూడి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న ప్రక్కిలంక గ్రామంలోని అఖండ గోదావరి నది వద్ద వేంచేసినటువంటి శ్రీ భక్తాంజనేయ స్వామివారి



దేవాలయంలో ది 26/02/2025 నాడు బుధవారం రోజున అనగా మహాశివరాత్రి సందర్భంగా పట్టిసీమ వెళ్లే యాత్రికులకు ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు చిన్నపిల్లల నుండి వృద్ధులకు పాలు , అల్పాహారం వితరణ చేయబడును మరియు ఉదయం 11 గంటల నుండి సుమారుగా అనగా 8000 నుండి 10000 మంది వరకు బారీ అన్న సమారాధన జరుగును అలాగే సాయంత్రం 3 గంటల నుండి యాత్రికులకు సుమారుగా 4000 మందికి శీతల పానీయాలను అందించబడును అని ఆలయ కమిటీ అధ్యక్షులు సొలస గిరిధర గాంధీ ,సోలస కాశీ విశ్వనాథం మరియు ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్ మరియు భార్గవ తెలియజేశారు కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా పై కార్యక్రమానికి సహకరించే భక్తులు ఈ కింద ఉన్న సెల్ నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు కనుక ఈ క్రింద ఉన్న ఆలయ కమిటీ నంబర్స్ ని కాంటాక్ట్ చేయమని తెలిపారు.

## కాటికాపరుల సమస్యపై
# కదం తొక్కుదాం రండి

**ఫిబ్రవరి 28న కర్నూలులో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి**

**మంత్రాలయం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** స్మశానంలో గుంత తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సంఘం జిల్లా స్థాయి సదస్సు, కర్నూల్ లో ఫిబ్రవరి 28న



నిర్వహిస్తున్నామని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్య పరిష్కారానికై కథం తొక్కడానికి సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి ఆనంద్ బాబు పిలుపు నిచ్చారు. గురువారం మంత్రాలయం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ లాడ్జిలో ఎస్ జి కే ఎస్ మండల కార్యదర్శి సురేష్ అధ్యక్షతన జరిగిన కాటికాపరి ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తరతరాలుగా చనిపోయిన వారికి స్మశానంలో గుంతతీసి పూడ్చే, కాల్చే వృత్తిని నిర్వహిస్తున్నా.. నేటికీ ప్రభుత్వాలు ఈ వృత్తిని ఒక వృత్తిగా గుర్తించలేదన్నారు. అంటరానితనం, అవమానాలను భరిస్తూ రోగాలు రొప్పులతో బతుకీడుస్తూ, అర్ధాకలితో జీవిస్తున్న ప్రభుత్వాలకు కనికరం లేకుండా పోయిందన్నారు. కాటికాపరుల సమస్యలను సంపూర్ణంగా చర్చించుకునేందుకై ఈనెల 28న కర్నూల్ లో జిల్లా స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. సదస్సు ద్వారా కార్యాచరణ రూపొందించి భవిష్యత్ పోరాటాలను ఉధృతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ జయరాజు, మండల కార్యదర్శి గర్జి అంజి, మాజీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, అనిల్, ఎస్ జి కే ఎస్ మండల అధ్యక్షులు మారెప్ప, నాయకులు రాజు, నరసన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం...
# కడపలోనే కొనసాగించాలి

**మంత్రాలయం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు డిమాండ్ చేశారు.




ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వేసిన పోస్టర్ను మంత్రాలయం మండల కార్యాలయంలో ఆవరణములో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకులు అన్నీ కలిపి ఒకే బ్యాంకు చేయాలని ఉద్దేశంతో భారత రిజర్వు బ్యాంకు మూడు బ్యాంకులను కలిపి ఒకే బ్యాంకు గా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేసిందని తెలిపారు. అయితే ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసే చోట సమస్యగా మారిందని రిజర్వు బ్యాంకు సూచనల ప్రకారం కలిసిపోయిన బ్యాంకులలో ఏది పెద్ద బ్యాంకు ఉంటే ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయమే గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంగా కొనసాగించవలసి ఉంటుందని తెలిపారు అలా కాకుండా కొంతమంది ఉన్నతాధికారులు అమరావతికి మార్చాలని ప్రయత్నం చేస్తున్నారని అది సరైనది కాదని తెలిపారు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే ఉండడానికి అవసరమైన అన్ని రకాల అర్హతలు ఉన్నాయని తెలిపారు ప్రస్తుతం కలుస్తున్న బ్యాంకులతో పోలిస్తే కస్టమర్ల సంఖ్య ఎక్కువగా ఉందని బ్రాంచీల సంఖ్య ఎక్కువగా ఉందని అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ ఏటీఎంలు కలిగిన బ్యాంకుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉందని సొంత కార్యాలయం కలిగి ఉందని వ్యవసాయ దారులకు చిన్న వ్యాపారస్తులకు రుణాలు ఇవ్వడానికి అవసరమైన శక్తిసామర్థ్యాలు ఈ బ్యాంకుకే ఉన్నాయని తెలిపారు కావున ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జయరాజు ప్రాణేష్ పెద్దకడబూరు మండల కార్యదర్శి ఈరన్న మంత్రాలయం మండల నాయకులు లక్ష్మన్న అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వూరులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

**తాళ్ళపూడి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** ఈ నెల 27 వ తారిక్ న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో గురువారం నాడు కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి



వెంకటేశ్వరరావు కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్స్, మరియు సచివాలయం సిబ్బందిని కలిసి తమ అమూల్యమైన ఓటు ను కూటమి అభ్యర్థికి వేసి గెలిపించవలసినదిగా కోరారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ కూటమినాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపును ఢీ కొట్టిన నవయుగ ట్రావెల్స్ బస్సు










**నెల్లూరు/ కోవూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** నియోజకవర్గం కోవూరు మండలం రామన్నపాలెం జాతియ్యారహదరి వద్ద వైజాగ్ నుండీ బెంగుళూరు కు 27 మంది ప్రయాణికులతో వెళుతున్న నవయుగ ట్రావెల్స్ బస్సు రహదారి పక్కనే ఉన్న జ య ఫిల్లింగ్‌స్టేషన్‌లోకి దూసుకెళ్లి పెట్రోల్ పంపును ఢీకొట్టింది. ఈ ఘటనలో పెట్రోల్ లీక్ కాకపోవడం వల్ల పెనుప్రమాదం తప్పింది. అతివేగంలో డ్రైవర్ నిద్రమత్తు కారణంగా వేగాన్ని అదుపు చేలేకపోవడంటి ఈ ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో అగ్ని ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కానీ డ్రైవర్ కు కానీ , క్లీనర్ కు కానీ ఎలాంటి గాయాలు కాలేదు ,ప్రమాదం గురించి తెలుసు కున్న కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ తన సిబ్బంది వెంటనే స్పందించి ఘటనాస్థలానికి చేరుకుని, బస్సును క్రేన్ సహాయంతో లాగి ప్రక్కన పెట్టి,అగ్ని ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్తలు పాటించినారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అంగన్వాడి 120 రోజుల శిక్షణ...
# కార్యక్రమంలో భాగంగా ఈసిసిఈడే

**దేవరపల్లి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** దేవరపల్లి హైస్కూల్లో ఎంఈఓ తిరుమల దాస్ ఆధ్వర్యంలో హెచ్ఎం శ్రీలక్ష్మి అధ్యక్షతన,అంగన్వాడి 120 రోజుల శిక్షణా కార్యక్రమంలో



భాగంగా మూడవరోజు ఈసిసి ఈ డే ని జరపడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తాన్ని అంగన్వాడీ కార్యకర్తలు రోల్ ప్లే విధానంలో చాలా చక్కగా ఆహ్లాదకరమైన వాతావరణంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ఐదు రకాల అభివృద్ధిలకు సంబంధించి స్టాల్స్ ని చాలా చక్కగా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా రిసోర్స్ పర్సన్ అయిన మహాలక్ష్మి, విజయశాంతి, శ్రీదేవి, నీరజ, శశికళ, విజయలక్ష్మి శిక్షణ ఇవ్వడం జరిగింది.

## పులివెందుల శివాలయంలో
# 26న మహా రుద్రాభిషేకం



**పులివెందుల ఫిబ్రవరి20 సూర్య న్యూస్:** ఈనెల 26న తేదీ మహాశివరాత్రి పురస్కరించుకొని పులివెందులలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామికి మహా రుద్రాభిషేకం తో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు రుద్రమూర్తి తెలిపారు అలాగే అమ్మవారి కుంకుమార్చన మరియు సాయంత్రం సమయంలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఉంటుందన్నారు, అనంతరం రాత్రి 12 గంటల నుంచి లింగోద్భవ పూజ భస్మాభిషేకం మంగళ ద్రవ్యాలతో అభిషేకం జరుగుతుందని తెలిపారు.

# ప్రమాదాలు నివారణకు భారిగేట్లు ఏర్పాట్లు

**:ట్రాఫిక్ సిఐ హాజీవలి**

**పులివెందుల ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ పోలీసులు భారిగేట్లు ఏర్పాటు చేశారు, గురువారం ఉదయం ట్రాఫిక్ సిఐ



హాజీవలి ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు లో భారిగేట్లు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ' సిఐ హాజీ వల్లి' మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా ప్రమాదాలు జరుగుతున్నాయని పట్టణంలోకి వచ్చే వాహనాలు అతి వేగంతో రావడం వలన కూడా ప్రమాదం జరుగుతున్నాయని అతి వేగాన్ని నియంత్రించేందుకు కోసం భారిగేట్లు ను చేశామన్నారు, వాహనదారులు వీటిని గమనించి వాహనాలు నడపాలని, అలాగే వాహనదారుడు ప్రతి ఒక్కరు కూడా లైసెన్సు హెల్మెట్ బండి పత్రాలను కలిగి ఉండాలని, అలాగే అతివేగంగా బండి నడపడం కూడా ప్రాణాలకు ప్రమాదమని ఎవరైనా అతివేగంగా డ్రైవింగ్ చేసి ఇతరులను ఇబ్బంది పెట్టిన కూడా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హాజీవలి హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను
# భారీ మెజార్టీతో గెలిపించాలి

**పశ్చిమంలో ఎన్డీయే కూటమి నాయకుల విస్తృత ప్రచారం**

**విజయవాడ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఎమ్మెల్సీ ఎన్నికల్లో



గ్రాడ్యుయేట్స్ తొలి ప్రాధాన్యతా ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించా లంటూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరాతోపాటు ఎన్డీయే నాయకులు ఉపాధ్యాయులను కోరారు. ఈ నెల 27వ తేదీ జరగబోయే ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్డీయే కూటమి నేతలు గురువారం పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్ లోని శ్రీ తెలప్రోలు రాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ , అన్నపూర్ణ దేవి హైస్కూల్ లో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు కోగంటి రామారావు,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ 50వ డివిజన్ కార్పొరేటర్ మారుపిల్లా రాజేష్ ,కార్పొరేటర్ అప్పాజీ ,మాజీ కార్పొరేటర్ సుఖాసీ సరిత ,గుర్రం కొండ, డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు,సోలాంకి రాజు ,బిజెపి నాయకులు భోగవల్లి శ్రీధర్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు త్రిచక్ర వాహనాల అందజేత

**జగ్గయ్యపేట ఫిబ్రవరి20 సూర్య న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా గురువారం జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు మూడు



చక్రాల బండ్లు అందజేశారు. బూదవాడ కు చెందిన గడ్డం త్రివేణి, రామచంద్రాపురంకు చెందిన మురికిపూడి సాత్విక్, మల్కాపురంకు చెందిన బలంతు వెంకటరావు, మంగోల్లు కు చెందిన గాలి ఆదిలక్ష్మి, కంభపాడుకు చెందిన సోంపొంగు కనకరత్నం లకు తాతయ్య మూడు చక్రాల బండ్లు అందించారు. ఈ బండ్లు రావడానికి కృషి చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావును అభినందించారు. దివ్యాంగులకు కార్యాలయ భవనం గురించి సిమెంట్ పరిశ్రమలు దివ్యాంగులకు ఇవ్వాల్సిన 5 శాతం నిధులు దివ్యాంగుల సంక్షేమానికి ఉపయోగించవలసనదిగా గుర్తు చేస్తూ తాతయ్యకు ఉమామహేశ్వరరావు వినతి పత్రం అందించారు. పరిశ్రమల ద్వారా సహకారం అందేలాగా చూస్తానని తాతయ్య మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గొనె విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సింగం వీర్రాజు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ద్వారా సర్వతో ముఖాభివృద్ధి సాధ్యం

**మండల విద్యాధికారి సావిత్రి , సూపర్వైజర్ ప్రసన్న**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** బాల్య దశలో చిన్న పిల్లలకు, ఐసిడిఎస్ ద్వారా సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని మండల విద్యాధికారులు సావిత్రి, శ్రీనివాసరెడ్డి, మండల సూపర్వైజర్ ప్రసన్న పేర్కొన్నారు. గురువారం చిప్పగిరి జెడ్పిహెచ్ హైస్కూల్లో మూడవరోజు శిక్షణ తరగతులను అంగన్వాడీ వర్కర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు బాల్యదశలో నేర్చుకోవాల్సిన అంశాలు, వారి అభివృద్ధి పాత్ర, తదితర అంశాలపై తెలియజేశారు. అలాగే పిల్లలకు ఏకాగ్రత లో పాటలు నాట్యాల ద్వారా తెలియజేసి, విద్య బోధన చేయాలన్నారు. ప్రతి ఒక్కరికి అంగన్వాడీ కేంద్రాలే భవిష్యత్తుకు పునాదులని తెలియజేశారు. ప్రభుత్వం పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం తో పాటు తదితర





కార్యక్రమాలను చేపడుతుందన్నారు.. గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం బర్తడే చిన్న పిల్లల కార్యక్రమాన్ని టీచర్లు చేపట్టి, యాక్టివిటీస్ లో భాగంగా శరీరాభివృద్ధి, కండరాల అభివృద్ధి, చెందుతాయన్నారు. బర్తే సందర్భంగా సంబరాలు చేశారు. అనంతరం వ్యాయామం, సంభాషణ, కథలు, నిర్వహించి ఐసిడిఎస్ ఆక్టివిటీస్ తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ స్కూల్ టీచర్లు భారతి, జ్ఞానేశ్వరి, నాగమణి, శాంతి కుమారి, తో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కాకినాడ బీచ్‌ను సందర్శించిన కాకినాడ నగరపాలక సంస్థ
# కమిషనర్ భావన ఐఏఎస్

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** కాకినాడ బీచ్ అభివృద్ధి సుందరీకరణ పనుల్లో భాగంగా సాగర తీరాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చేందుకు గాను



చేపడుతున్న పనులను గురువారం కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. బీచ్ పరిసరాల్లో జరుగుతున్న పరిశుభ్రత పనులను కమిషనర్ భావన పరిశీలించారు. బీచ్‌ను పర్యాటకుల కోసం ఎలా ఆహ్లాదంగా తీర్చిదిద్దాలి పరిశుభ్రత ఇలా పలు విషయాలపై సూచనలు చేశారు. కాకినాడ బీచ్ రూరల్ పరిధిలో ఉన్నందున పంచాయతీ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఎస్.ఈ కామేశ్వరరావు, ఎంఈ మత్స్యరాజు, డీఈలు, ఏఈలు, కౌడా అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షాపులు నిర్వహిస్తే కఠిన
# చర్యలు తప్పవు-ఎక్సైజ్ సిఐ తులసి



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారి పల్లి చిట్వేలు మండలాలలో నిబంధనలు అతిక్రమించి బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ తులసి హెచ్చరించారు అంతేకాకుండా కల్తీ మద్యము బెల్ట్ షాపులు నిర్వహణ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పై ఉక్కు పాదం మోపుతామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉపేక్షించబోమని అన్నారు.

# యువకుడి అదృశ్యంపై కేసు నమోదు

**కొవ్వూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** కొవ్వూరు మండలం దొమ్మేరు సావరంకు చెందిన సాయితేజ (25) అనే యువకుడు బుధవారం ఉదయం 5 గంటలకు ఇంటి నుంచి




బయలుదేరి డ్యూటీకి అని నామవరం డైరీ ఫామ్‌కు వెళ్లినాడు సాయంత్రం కూడా ఇంటికి తిరిగి రాలేదు అని తెలిపి కుటుంబీకులు అతడి మోటారు సైకిల్‌ను కొవ్వూరు రోడ్డు కం రైల్వే బ్రిడ్జిపై గుర్తించారు ఈ సందర్భంగా అ యువకుడుకి ఫోన్ చేస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో గోదావరిలో దూకేశాడా అని అనుమానిస్తున్నారు ఈ సందర్భంగా అతని సోదరుని ఫిర్యాదుతో కొవ్వూరు హెడ్ కానిస్టేబుల్ సాంబమూర్తి కేసు నమోదు చేశారని చెప్పారు.

# సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయి

**కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి**

**వేంపల్లె ఫిబ్రవరి 20సూర్య న్యూస్:** సాంస్కృతిక రంగంలో కొత్త మైలురాయిని చేరుకోవడమే కాకుండా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, కృషి, సమూహ భావనకు ఒక ప్రశంసార్హమైన



గుర్తింపుగా నిలిచినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. ఈ నెల 9 నుంచి 19 వరకు హైదరాబాద్ నందు సమతా కుంభ్ -2025 మహోత్సవం స్ఫూర్తి దాయక ఘట్టంగా నిలి చిందన్నారు. విద్యార్థినీల మహా బృంద నాట్య ప్రదర్శన విజయం సాధించి, గిన్నీస్ బుక్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం దక్కించుకుందన్నారు. తమ పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. తమ నృత్యం ద్వారా నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. సాంస్కృతిక జ్ఞానం, సమగ్రత, సమరసతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. అలాగే విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనల పట్ల కరస్పాండెంట్ హర్షం వ్యక్తం చేసి, సమతా కుంభ్ లో తమ విద్యార్థుల ప్రదర్శన పట్ల గర్వంగా ఉందన్నారు.

## సామర్లకోటలో పంచారామ క్షేత్రం నందు మహాశివరాత్రి
# బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** ఈనెల 26 న మహాశివరాత్రి సందర్భంగా సామర్లకోటలో శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయంలో చేస్తున్న బందోబస్తు ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ పరిశీలించి తగు సూచనలు



చేశారు. కాకినాడ జిల్లా ఎస్.పీ తో సామర్లకోట సిఐ, ఆలయ ఈఓ మరియు చైర్మన్ బాబు ఉన్నారు. వారు ఎస్పీ కి శివరాత్రి జరిగే విధానము దేవాలయం విశిష్టత, సంప్రదాయాలు తెలియజేశారు. అలాగనే ఈనెల 26 న మహాశివరాత్రి సందర్భంగా పిఠాపురంలో శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో బందోబస్తు ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపీఎస్ పరిశీలిస్తున్నారు. భక్తుల స్నానం ఆచరించే పుష్కరిణి నందు పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండే విధంగా తగు సూచనలు చేశారు. కాకినాడ జిల్లా ఎస్.పీ తో కాకినాడ ఎస్ డి పి ఒ )ఎ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, పిఠాపురం సిఐ శ్రీనివాస్, పిఠాపురం ఎస్సై వి .మణికుమార్ మరియు ఆలయ ఈఓ ఉన్నారు. వారు ఎస్పీ కి శివరాత్రి జరిగే విధానము దేవాలయం విశిష్టత, సంప్రదాయాలు తెలియజేశారు.

# మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి20 సూర్య న్యూస్ :** మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని,మిర్చి తెగులు వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం (క్రాఫ్ ఇన్సూరెన్స్) చెల్లించాలని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మిర్చి రైతుల ఇబ్బందులను పరిశీలించిన అనంతరం తన్నీరు మీడియాతో మాట్లాడారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ ఇప్పుడు కనపడకుండా పోయాయని అన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా 10 వేల ఎకరాలకు పైగా మిర్చి పంటను రైతులు సాగు చేస్తున్నారు. ఏటా మిర్చి పెట్టుబడి అనూహ్యంగా పెరగటం ఈ సంవత్సరం రకరకాల కారణాల చేత దిగుబడి తగ్గటం వలన రైతులు ప్రస్తుతం మిర్చి 10 నుండి 12 వేల రూపాయల లోపు ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి రావటం చేత మిర్చి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతుకు మద్దతు ధర లేదు కొనేవాళ్లు లేక రైతులు విలవిలలాడుతున్నారు. దళారీలు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మిర్చి కనీసం క్వింటాకు రూ20,000 గిట్టుబాటు ధర ,మరియు వైరస్ ద్వారా




ఎండిపోయిన మిర్చి పంటకు ఎకరానికి రూ 50,000 నష్టపరిహారం ( క్రాప్ ఇన్సూరెన్స్ ) ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, పట్టణ విభాగ అధ్యక్షురాలు షేక్ మునిరా బేగం, ఎన్టీఆర్ జిల్లా ఉప అధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మ వారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గూడపాటి శేషగిరిరావు, ఎస్టీ సెల్ కార్యదర్శి లాహౌరి బద్దు నాయక్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పింగళి నరసింహ రెడ్డి, మన్నే అప్పారావు, గౌరవరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆదోరి కిషోర్, తిరుమలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కరిసే ఇజ్రాయిల్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నబత్తుల శ్రీనివాసరావు, మందడపు జగదీష్, రాయల నరసింహారావు, చుక్క ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

సూర్య



## ముస్లిం మైనార్టీల...
# సమస్యలను తీర్చండి

**ముస్లిం మైనార్టీ నాయకులు**

**హొళగుంద ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ముస్లిం మైనార్టీల సమస్యలను తీర్చాలని మండలం ముస్లిం మైనార్టీ నాయకులు గురువారం ఎంపీ బస్తిపాటి



నాగరాజుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజును మండల ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్,మోయిన్,శాలి మహబూబ్ బాషా, తదితరులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఎన్నో ఏళ్లుగా పలు సమస్యలతో సతమతమవుతున్నారని వారు ఎంపీ బస్తి పార్టీ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు .ఇందులో ముఖ్యంగా మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అలాగే ముస్లింల కోసం ఉన్న స్మశాన వాటిక లో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి ముస్లింల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బోర్డు బిల్లుకు మద్దతును తెలుగుదేశం పార్టీ ఉపసంహరించుకోవాలని కోరారు. అలాగే స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎల్లెల్సి డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, మైనారిటీ నాయకులు అత్తఉర్రహిమాన్, అల్తాఫ్ ,అబ్దుల్ రహిమాన్,సుభాన్ తదితర మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మరుమోగిన
# మల్లికార్జనస్వామి ఆలయం

**నందవరం నుండి శ్రీశైలానికి బయలుదేరిన శివస్వాములు**

**నందవరం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మండలకేంద్రమైన నందవరం లోని శ్రీ మల్లికర్జునస్వామి శివాలయంలో గురువారం నాడు శివనామస్మరణతో మార్మోగింది.





గ్రామంలోని శ్రీ మల్లికర్జునస్వామి ఆలయం లో 41 రోజులు శివ నామస్మరణలతో మాలలు ధరించి భక్తి పరవశంతో నిష్టగా పూజలతో కొనసాగించారు. గురువారం గురుస్వాములు లింగమూర్తి, మల్లేష్, శ్రీరాములు, ఆధ్వర్యంలో మాల ధరించిన 60మంది శివస్వాములకు ఇరుముడి కట్టారు. ముందుగా ఆలయంలో ఆకుపూజ, అభిషేకం, అర్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శివస్వాములు ఇరుముడి కట్టుకొని తలపై ఉంచుకొని శ్రీశైలం భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి బయలుదేరారు. గ్రామ పురవీధులగుండా భక్తిశ్రద్ధలతో, శివుని స్తుతిస్తూ శివస్వాములు బయలుదేరి వెళ్లారు. 41 రోజులపాటు కఠిన నియమాలతో మాలధారణ చేసి ఇరుముడులు కట్టుకొని శ్రీశైలంలో సమర్పించడంతో స్వాముల జన్మకు సార్థకత ఏర్పడుతుందని గురుస్వాములు తెలిపారు.

## ఫైలేరియా వ్యాధి పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

**వైద్యాధికారి డాక్టర్. సుభాషిణి**

**లింగాల ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాతిరెడ్డిపల్లె కు చెందిన ఫైలేరియా వ్యాది కేసుకు బోధవ్యాధి నివారణ కార్యక్రమములో



భాగంగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి, జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాలతో యం.యం.డి.పి కు సంబంధించిన కిట్ ను వైద్యాధికారి డాక్టర్. సుభాషిణి పంపిణీ చెయ్యడ మైనది. ఈ కార్యక్రమములో డాక్టర్. సుభాషిణి మాట్లాడుతూ ఫైలేరియా రోగభాధితుల నిర్వహణ, వైకల్య నివారణ వ్యాధి బారినపడిన వ్యక్తులకు తగిన చికిత్స, శరీర శుభ్రత, పునరావాసం వంటి సేవలను అందించడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం. శరీర వైకల్యాలను తగ్గించడానికి, నివారించడానికి తీసుకునే చర్యలు, ఉదాహరణకు ఫిజియోథెరపీ, సర్జరీ, స్వీయ సంరక్షణ, ఆరోగ్య అవగాహన. ముఖ్యంగా ఫైలేరియా వంటి వ్యాధుల వల్ల సంభవించే శరీర వాపు హైడ్రోసీల్ వంటి సమస్యలను తగ్గించేందుకు ఉపయోగపడే ఒక వ్యూహం. ఫైలేరియాసిస్ యొక్క తీవ్రమైన దశలలో మానసిక, శారీరక, సామాజిక బాధలను తగ్గించడానికి.బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరచడానికి. ఈ వ్యాధిని నివారించి, నియంత్రించడానికి దీర్ఘకాలిక దుష్ప్రభావాలను తగ్గించడానికి. ఫైలేరియాసిస్ వ్యాధి వ్యాప్తిని నియంత్రించడంతో పాటు, బాధితుల బాధలను తగ్గించవచ్చని డాక్టర్ సుభాషిణి అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కళ్యాణ్ దినకర్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సి.హెచ్.ఓ శివరాం, పి.హెచ్.ఎన్. కుసుమ కుమారీ, సూపర్ వైజర్ హషియా బేగం, పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన



ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్, పాల్గొని వాటర్లను అభ్యర్థించారు. వారి వెంట వాసురెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి పాల్గొని స్థానిక ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అలాగే రావులపాలెం నారాయణ విద్యాసంస్థలు మరియు లుదియా కళాశాల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఎన్డీయే కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు.అలాగే రాజశేఖర్ గెలుపు కోసం కృషి చేయాలని కూటమి నాయకులు,పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సత్యానందరావు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం,పి సత్యవతి,తోట స్వామి, అయినవిల్లి సత్తిబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా
# అన్ని వసతులతో సిద్ధం చేయాలని -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** కృష్ణా - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఈనెల 27న నిర్వహించే పోలింగ్ నిర్వహణకు ఎన్నికల సామగ్రి పంపిణీకి మచిలీపట్నం నోబుల్ కాలేజ్, ఉయ్యూరు, రెవిన్యూ డివిజన్ల కార్యాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్. గంగాధర్ రావు తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కీలక ఘట్టం డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల నుండే ప్రారంభం అవుతుందన్నారు. ఇక్కడ నుండే పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను పంపిణీ చేస్తారన్నారు. ఒక్కొక్క డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లో నాలుగు కౌంటర్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈనెల 27 గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 77 పోలింగ్ కేంద్రాల్లో 63,114 మంది అర్హత కలిగిన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారన్నారు. జిల్లాలో ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు వీలుగా 11 సెక్టార్లుగా విభజించామన్నారు. మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో 29 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, నోబుల్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నిక సామాగ్రి తరలించడం జరుగుతుందన్నారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ పరిధిలో 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిలో మచిలీపట్నం గూడూరులో ఏడు పోలింగ్



కేంద్రాలు, అవనిగడ్డ, నాగాయలంక కోడూరు లో ఐదు పోలింగ్ కేంద్రాలు, ఘంటసాల, చల్లపల్లి మోపిదేవిలో ఆరు పోలింగ్ కేంద్రాలు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను లో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ వివారించారు. ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన 25 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను ఉంచేందుకు వీలుగా ఏర్పాటుచేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావులు పరిశీలించారు.ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 25 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,వీటిలో తాడిగడప మున్సిపల్ పరిధి, పెనమలూరు మండలాల్లో 11 పోలింగ్ స్టేషన్లు, కంకిపాడు ఉయ్యూరు తోట్లవల్లూరు మండలాల్లో 8 పోలింగ్ స్టేషన్లు, పామర్రు మొవ్వ పమిడిముక్కల మండలాల్లో ఆరు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయనున్నామని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు వీలుగా సెక్టార్ రూట్ వారిగా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిధిలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సిబ్బంది కాకుండా ఇతరులు ఎవరిని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో అనుమతించేది లేదని అన్నారు.రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలనుండి పోలింగ్ స్టేషన్ కు బాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి తరలించే వాహనాల ఎస్కార్ట్ గా సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్, నలుగురు ఏఆర్ గార్డ్స్ తో బందోబస్తీ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర తెలిపారు. కేంద్రాల పరిశీలనలో మచిలీపట్నం ఆర్డిఓ కె.స్వాతి, ఉయ్యూరు ఆర్డిఓ బి.ఎస్ హేలా షరన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు రాజకీయ,సామాజిక
# స్పృహ కలిగి ఉండాలి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతో పాటు సామాజిక మరియు రాజకీయ అవగాహన కలిగి ఉండాలని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం



రాజాగోపాల్ (తాతయ్య) అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం వేంకటేశ్వర కళ్యాణ మండపంలో జే ఆర్సీ కాలేజీ నిర్వహించిన వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు.విద్యార్థులు చదుతోపాటు సమకాలీన రాజకీయాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే అన్నారు. జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాటవాలతో మరియు వారి విశేషమైన కృషి ద్వారా, జగ్గయ్యపేట పట్టణానికి గుర్తింపు తేవాలని, తద్వారా పట్టణానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీరాం చినబాబు మాట్లాడుతూ విద్యార్థులకి రాబోయే పరీక్షల్లో ఘనా విజయం సాధించాలని ఆశీస్సులు అందించారు. 2024 విద్యా సంవత్సరం లో వివిధ గ్రూప్ లలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకి గోల్డ్ మెడల్స్ ని ఎంఎల్ఏ చేతుల మీదుగా అందించారు.అలాగే ఇటీవల జాతీయ స్థాయి లో నిర్వహించిన శ్రీనివాస రామానుజం మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ లో జాతీయ స్థాయిలో 1 వ ర్యాంకు సాధించి విద్యార్థులను సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో కాలేజీ చైర్మన్ రంగాపురం నరసింహరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, కాలేజీ కమిటీ సభ్యులు పెనుగొండ సతీష్,జెఆర్ సీ విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ మరియు వైస్ ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి అద్దాల



పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 18 పాఠశాలలకు చెందిన 9,882 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో కంటిచూపు సమస్యలున్న 382 మంది విద్యార్థులను గుర్తించి వారికి ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, జిల్లా అధికారి సంధ్యారెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రావు, గోవిందరాజులు, టీడీపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదతరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల గుర్తింపును
# రద్దు చేయాలి

**ఎం సాయి కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఉన్నటువంటి ఆదిత్య డిగ్రీ కళాశాలలో మౌలిక సదుపాయాలు లేదని ఈరోజు ఉదయం



కళాశాల ఎదుట అఖిల భారత విద్యార్థి సమాఖ్య కృష్ణా జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆడపిల్లలకు రక్షణ కల్పించడంలో విఫలం మరియు కళాశాల భవనం నిర్మాణంలో ఉన్నప్పటికీ తరగతులు నిర్వహిస్తున్నారు. దానివల్ల విద్యార్థులు తరగతులు వినడానికి మరి చదువుకోవడానికి ఇబ్బందికరంగా ఉందని అంటున్నారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ లేకుండా కళాశాలను నడుపుతున్నారు. విద్యార్థుల దగ్గర నుంచి ఫీజులు దోచుకునే ఇంత శ్రద్ధ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు రక్షణ కల్పించే విషయాల్లో నిర్లక్ష్యంగా కళాశాల యాజమాన్యం వ్యవహరిస్తుంది . విద్యార్థులకు సరైన సౌకర్యాలతో పాటు రక్షణ కల్పించేంతవరకు పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాని , ఎండి సాధిక్ బాబు నాయకులు సంతోష్, జాలీ , శ్రీలత , ప్రకాష్ , ప్రకాష్ బాబు , కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల అభివృద్ధి, శిక్షణ,బాల్యారంభ దశపై
# ప్రాముఖ్యత కోసం శిక్షణ కార్యక్రమం

**హొళగుంద ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** అంగన్వాడీలలో బాల్యారంభ దశలో పిల్లలకు పోషక విలువలు, శిక్షణ, మరియు అభివృద్ధి తదితర అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



కార్యక్రమాన్ని నిర్వహించి వారికి మెళకువలు నేర్పుతున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శశికళమ్మ, సూపర్వైజర్ షీభా రాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.మండల రిసోర్స్ పర్సన్స్ రేణుక, ఉపాధ్యాయులో శేఖరప్ప,వై హనుమంతు, ధనుంజయలు అంగన్వాడీలకు శిక్షణను అందించారు.ఈ సందర్భంగా సిడిపిఓ శశికళమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యత, విద్యాభివృద్ధి, మరియు అంగన్వాడీలను మౌలికంగా అభివృద్ధి పరచటం తదితర అంశాల గురించి జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల లో జియో నెట్వర్క్ సమస్యపై వినియోగదారుల అందోళన

**గోరంట్ల ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** పట్టణంలో 20రోజులుగా జియో నెట్ వర్క్ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని, స్థానిక జియో కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో నెట్ వర్ క సమస్యతో ప్రతి రోజూ.. తాము ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు జియో వినియోగదారులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జియో సిమ్ వాడుతున్న వినియోగదారులు మాట్లాడుతూ.. తాము నెలవారి, మూడు నెలలు, ఏడాది ప్లాన్లను రీచార్జ్ చేసుకున్నామని, అయితే నెట్ వర్క్ సమస్య తలత్తెడంతో జియో సిమ్ వాడే వినియోగదారులకు సెల్ ఉన్నా నిరుపయోగంగా ఉందని వెల్లడించారు. జియో సిమ్ ఉన్న తాము ఇతరులకు ఫోన్ చేస్తే అవతలి వారి మాటలు ఏమాత్రం వినబడటం లేదని, ఇతర నెట్ వర్క్ వినియోగదారులు జియో సిమ్ ఫోన్ వాడుతున్న వారికి ఫోన్ చేస్తే ఇదే సమస్య ఎదురవుతోందని పేర్కొన్నారు. ప్లాన్ రూపంలో తామువందలు, వేల రూపాయలు చెల్లించి రీ చార్జ్ చేసుకున్నామని, వినియోగదారుల నెట్ వర్క్ సమస్యలు పరిష్కరించకుండా జియో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని వాపోయారు. జియో సిమ్ ఉన్న వారు ఫోన్ చేసినా.. ఈ



సిమ్ వాడుతున్న వారికి ఇతర నెట్ వర్క్ సిమ్ వాడే వారు చేసినా.. మాటలు వినబడక వానా అవస్థలు పడుతున్నామని వివరించారు. ఇక డేటా సైతం వాడుకోవడానికి అవకాశం లేకుండాపోతోందని పేర్కొన్నారు. వాట్సాప్లలో ఫోటోలు డౌన్, అప్లోడ్ కావడం లేదని వివరించారు. ఇన్ని రోజులుగా సమస్య ఉన్నా.. జియో కార్యాలయం సిబ్బంది ఏమాత్రం స్పందించకపోవడం విచారకరమని స్పష్టం చేశారు. జియో యాజమాన్యం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే నెట్ వర్క్ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే జియో సమస్యపై ఈనెల 11న 'ఆంధ్రప్రభ' పత్రికలో 'జియో మొర్రో.. అంటున్న వినియోగారులు' కథనం ప్రచురితమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జియో పనితీరుకు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో అక్కడే ఉన్న వి.ఆర్. ఒలు అశోక్, సల్మాన్,ప్రవీణ్న్ ఆందోళనకారుల వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు. తహశీల్దార్ అందుబాటులో లేరని, విషయం ఆయన దృష్టికి తీసుకెళుతామని చెప్పడంతో ఆందోళన కారులు వినతి పత్రాన్ని వి.ఆర్.ఒలకు అందజేశారు. ఈ ఆందోళనలో పాల్గొన్న జియో వినియోగదారులు మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రామయ్య, బిజెపి నాగరాజు, నరశింహారెడ్డి (సమర), వృషభ దేవుడు, ల్యాబ్ రామకృష్ణ, రంగారెడ్డి, కొండాపురం సర్పంచ్ భర్త రమణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 9న జరిగే నదస్సును విజయవంతం చేయండి

**న్యాయ కళాశాలను మంజూరు చేయాలి**

**ఏజెన్సీ బిడ్డలు విద్యారంగంలో రాణించాలి**

**చర్ల ఫిబ్రవరి20 సూర్య న్యూస్ :** ఏజెన్సీలో కూడా అభివృద్ధి జరగాలని, ఇక్కడి పిల్లలు కూడా ప్రగతి బాట పట్టాలని డిమాండ్ చేస్తూ... మార్చి 9న జరిగే సదస్సు ను



విజయవంతం చేయాలని గోండ్వానా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో ఆయన పలు అంశాలను లేవనెత్తారు. ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఏజెన్సీలోని విద్యార్థులు సైతం ఇతర జిల్లాల మాదిరిగా ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ అడవి బిడ్డలు సైతం విద్యారంగంలో రాణించాలని ప్రత్యేక దృక్పథంతో సుమారు నాలుగు దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రజలు కలలు కంటున్నారని, తవ్వక మన ప్రజలంతా ఈ కోర్కెను విజయవంతంగా నెరవేర్చుకునేందుకు సహకారం అందించాలని సూచించారు. ఇందు కోసం వచ్చే నెల 9న ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో జరిగే నదస్సును జయప్రదం చేయాలని తెలిపారు. ఆదిమ జాతుల కోసం భద్రాచలంలో న్యాయ కళాశాల భద్రాచలంలో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు నాలుగు దశాబ్దాలుగా అడవి బిడ్డల వక్షాన అలుపెరుగని పోరాటాలు కొనసాగించిన ప్రత్యేక ఉద్యమ సంఘంగా ప్రభుత్వానికి ఆదిమ జాతులకు సేవలు అందించిన చరిత్ర ఉందని అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిధర్ పోరాటాలను గుర్తించి ఆదిమ జాతులను మరింత విద్యారంగంలో రాణించుటకు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తుచేశారు. ఉద్యోగ రంగంలో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ఆనాటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీవో నెంబర్-3 సృష్టికి ప్రత్యేక కృషిచేసిన ఘనత ఆనాటి కలెక్టర్ గిరిధర్ కు దక్కుతుందని వారి వల్లే భద్రాచలం జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీలో ఆరు శాతం నుండి 267 ద్వారా నూటికి నూరు శాతం అమలుకు నోచుకుందని గుర్తు చేశారు. అప్పటి ఐటీడీఏ పీవో ప్రవీణ్ ప్రకాష్ జిల్లా కలెక్టర్ గిరిధర్ వారి ప్రత్యేక దృష్టి వల్ల భద్రాచలం కేంద్రంలోని టీటీసీ బీఎడ్ కాలేజీలు మంజూరయ్యాయని అనాటి కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కోసం స్వయం పాలన హాస్టల్స్ కూడా 1996 నుంచి 2017 వరకు కొనసాగాయని గుర్తుచేశారు. ఇదే తరహాలో ఆదిమ జాతులకు మరింత చైతన్యం సంఘటితంగా రాణించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులను తీర్చిదిద్దేందుకు గోండ్వానా భూ భాగంలో భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయాలనే డిమాండ్ ను ప్రభుత్వం ముందు పెడుతున్నామని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు ఇరా ప్రకాష్, బీరబోయిన శేఖర్ శరెం వంశీకృష్ణ, శరెం కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారిణి జ్యోతి

**సి.బెళగల్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మండలంలోని కొత్తకోట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (స్పెషల్), మరియు ప్రాథమిక పాఠశాల (రెగ్యులర్) ,అలాగే





ఈర్లదిన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారిణి జ్యోతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల యొక్క పఠన అవగాహ నను, రాత పరిజ్ఞానాన్ని ,ప్రతి ఒక్క ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు విద్యార్థులతో ఉపాధ్యా యులు స్నేహపూర్వక వాతావరణం కలిగి ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం విద్యార్థుల యొక్క పఠన అవగాహనను రాత పరిజ్ఞానమును, పరిశీలించారు ,బోర్డుపై ఉన్న అక్షరాలను చూపిస్తూ విద్యార్థులను గుర్తించమని పరిశీలించారు.

## మిట్టసోమాపురం గ్రామంలో 6గడ్డివాములు దగ్ధం

**రైతులకు 3 లక్షల పైగా ఆస్తినష్టం**

**నందవరం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని మిట్టసోమాపురం గ్రామంలో గడ్డివాములు కాలి బూడిదైన సంఘటన గురువారం చోటుచేసుకుంది.





స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతులు రామలింగడు,పురుషోత్తం,నాగరాజు, విషాక్,లు గ్రామ శివారులో గడ్డివాములు ఏర్పాటు చేసుకున్నారు. అయితే వాటికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది . దీంతో 6 గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వచ్చి మంటలు అదుపు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. మూగజీవాల కోసం నిలువ ఉంచిన 6 గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయని, సుమారు రూ.3 లక్షలపైగా ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతులు వాపోయారు.అయితే గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుందా లేదా గుర్తు తెలియని వ్యక్తులు ఈ పనిచేశారా అనే అనుమానాలు వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి – ఎంపీడీవో గిడ్డయ్య

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో గిడ్డయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం



ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి నెల్లుట్లవారిపల్లి లో జరుగుతున్న పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి ట్యాంకులను నెలకు రెండు పర్యాయాలు బ్లీచింగ్ తో శుభ్రం చేయాలన్నారు. క్లోరినేషన్ గల తాగు నీటిని ప్రజలకు సరఫరా చేయాలన్నారు. పైపులైన్ల లీకేజీలను అరికట్టి మురికి నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేయాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు నీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా గ్రామాలలో వీధిలైట్లు మరమ్మత్తులు ఎప్పటికప్పుడు సరిచేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

# కూటమి ప్రభుత్వము ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**పేదలకు ఇంటి పట్టాలు ఇండ్లు మంజూరకు దరఖాస్తులు పూర్తి చేయించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

**పెనుకొండ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఐ పార్టీ తలపెట్టిన పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాస స్థలము ఇస్తామని అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి 5,00000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తాదని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కొంత గడువు ఇచ్చిన పేదల పట్ల నిర్లక్ష్యంగా ప్రభుత్వము వ్యవహరిస్తున్నందున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని పేదల నుంచి అర్జీలు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ లందు ఇవ్వడానికి సిపిఐ దరఖాస్తులను నింపు కార్యక్రమం చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొని ఇల్లు లేని నిరుపేదల కోసం వారి యొక్క దరఖాస్తులను నింపి లబ్ధిదారులకు అందజేశారు వీటన్నింటిని మార్చి మూడవ తేదీ పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అందజేయడానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు, అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పేదల నివాస స్థలానికి కూటమి ప్రభుత్వము చెప్పిన మాట ప్రకారము నివాస స్థలాలు కొనడానికి ప్రత్యేకంగా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం కళ్లు తెరిపించడానికి సూచనలు చేస్తున్నామని







వారు బడ్జెట్లో ఇంటి పట్టాల కోసం ఇంటి నిర్మాణాల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీల కోసం ముందు జాగ్రత్తగా బడ్జెట్ కేటాయింపులు జరిగితే వారి యొక్క మాట ప్రకారం పేదలకు నివాసస్థల మంజూరు చేయటానికి సులభం అవుతుందని తెలిపారు, ప్రభుత్వము మా యొక్క సలహాలు సూచనలు పాటిస్తే వారు చెప్పిన మాట నెరవేర్చటానికి వీలుగా ఉంటుందని లేదంటే ప్రభుత్వం చెప్పిన ప్రకారము పేదలకు చెప్పిన మాట నెరవేర్చకపోతే పేదలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తన తెలిపారు, ఇంతవరకు తాసిల్దార్ కార్యాలయంలో మరియు కలెక్టరేట్ నందు వినతి పత్రాలు మాత్రమే ఇస్తున్నామని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పేదల ఆశయాలు కొనసాగించాలని లేకపోతే పోరాటాలు చేయవలసి వస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ నాయకులు చాంద్ బాషా, నరసింహులు, వెంకటేశులు కిష్టప్ప మల్లికార్జున,బాలస్వామి, లింగారెడ్డి, రామకృష్ణ, రామాంజినప్ప, ఆంజనేయులు, రంగనాథం, ఆంజనేయులు, వెంకటరమణ, ఇతర అనుబంధ సంస్థలు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రారంభోత్సవంలో**

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు/ కోవూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** నియోజకవర్గం కోవూరు నందు ఏర్పాటు చేసిన పొడుగు పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రారంభోత్సవంలో





పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి ప్రభుత్వం కల్పించే రాయితీలను రైతన్నల వద్దకే చేర్చే పొడుగు పడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవన ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. పాటూరు చెర్లపాలెం వేగూరు మరి పోతిరెడ్డిపాలెం గ్రామాలలో మల్టీపర్పస్ గోడౌన్ కూడా ఎక్కడి నుంచే ప్రారంభించి నేటి నుంచి రైతులకు అందుబాటులోకి తెస్తున్నాం అన్నారు. వరి పంట కోతకు వచ్చిన నేపథ్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రాలలో 14 యాడి ప్రోక్యుర్మెంట్ సెంటర్స్ కూడా ఇక్కడి నుంచే లంచ్ ఆనంగా ప్రారంభిస్తున్నాయి. మధ్యవర్తుల నుంచి రక్షించే ప్రభుత్వం కల్పించిన కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో సహాయపడే సహకార సంఘాల సేవలను రైతులు చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేడు బీసీ కార్పొరేషన్ లోన్‌లకు ఇంటర్వ్యూలు - ఎంపీడీఓ గిడ్డయ్య

**దరఖాస్తుదారులు ఉదయం 10గం. లకు తప్పక హాజరు కావాలంటూ వెల్లడి**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** బిసి కార్పొరేషన్ లోన్ లకు దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం ఉదయం 10గం" లకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని



ఎంపీడీవో గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం ఎంపీడీవో గిడ్డయ్య స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ల రుణం కోసం మంజూరైన 35యూనిట్లకు చిన్నగొట్టిగల్లు మండలంలో దరఖాస్తు చేసుకున్న 126 మంది ఇంటర్వ్యూకు తప్పకుండా హాజరు కావాలని కోరారు. దరఖాస్తుదారులు అర్హత కలిగిన సర్టిఫికెట్లతో చిన్నగొట్టిగల్లు మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు తప్పక హాజరు కావాలన్నారు. ఎంపీడీఓ గా తాను, బ్యాంకు మేనేజర్ లతో పాటు ఇతర అధికారులతో జరిపే ఈ ఇంటర్వ్యూ ఒక్కసారి మాత్రమే జరుగునని తెలియపరిచారు.

**లక్ష సాధన కోసం...**

## విద్యార్థులు శ్రమించాలి

**ప్రత్యేక న్యాయమూర్తి ఎస్. రమణయ్య**

**హిందూపురం ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** చట్టం దృష్టిలో పేద ధనిక అన్న తారతమ్యం లేకుండా అందరూ సమానమేనని, లక్ష్య సాధన కోసం విద్యార్థులు శ్రామిచాలి అని స్థానిక ప్రత్యేక న్యాయమూర్తి ఎస్.రమణయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సామాజిక సమస్యలపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యాయమూర్తి రమణయ్య మాట్లాడుతూ,



చట్టానికి పేదలు, ధనవంతులు అన్న తారతమ్యం ఏమీ ఉండదన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం దృష్టిలో సమానమేనని పేర్కొన్నారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని పేద వర్గాలకు ప్రభుత్వమే ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయవాదులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే మార్పు జరిగిన చట్టాలకు అనుగుణంగా ఆడపిల్లలకు ఆస్తి హక్కుల సమాన భాగం ఉందన్నారు. ఈ విషయంపై విస్తృతస్థాయిలో మహిళలు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా విద్యా, ఉద్యోగ రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. తల్లితండ్రులు, గురువుల పట్ల భక్తి విశ్వాసాలు కలిగి ఉండాలని తెలిపారు. క్రమశిక్షణ లేని జీవితం నిరర్థకమన్నారు. విద్యార్థులు సమయాన్ని అనవసరంగా వృథా చేయకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు ఆ తల్లితండ్రులకు కలిగే ఆనందం వెలకట్టలేనిదని న్యాయమూర్తి తెలిపారు. ఇందులో భాగంగా వన్ టౌన్ ఎస్ఐ ఇటీవల కాలంలొ చోటుచేసుకుంటున్న సైబర్ నేరాల గురించి విపులంగా వివరించి ఫిర్యాదు చేసే విధానం తదితర అంశాలపై వివరించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు కళావతి, నవేరా, మురళి, ఈశ్వరప్ప, రవికుమార్, భాగ్య, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**హొళగుంద ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మండలంలోని చిన్నహ్యాట గ్రామ సమీపంలో వెలసిన అవధూత శ్రీ వీరేశ పతాత మఠం వద్ద ప్రయాణికుల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రం ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారుల వద్ద అక్కడక్కడ ఈ విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయటం



ఎంతో మంచిదని, మరి కొంతమంది సైతం రహదారులు కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మీపతి భీమన్న బసప్ప వీరేష్ ఎల్లప్ప రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన**

# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** గోస్పాడు మండల కేంద్రంలో ని ఏపీ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాల పరిసర ప్రాంతాలు, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ఓ ప్లాంట్‌లో లీకేజీ సమస్యను గుర్తించి మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలోని గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పుస్తకాలు, కుర్చీలు, ర్యాక్లు వంటి లైబ్రరీ సామాగ్రి తప్ప ఎటువంటి వస్తువులు ఉంచకూడదన్నారు. పాఠశాలలో ఇంకా మిగిలిపోయిన స్కూల్ బ్యాగులను పరిశీలిస్తూ పాఠశాలకు ఎన్ని సంచులు ఇండెంట్ చేయబడ్డాయి? ఎన్ని సంచులు పంపిణీ చేయబడ్డాయి? ఎన్ని సంచులు మిగిలి ఉన్నాయి? సంచులు ఎందుకు ఎక్కువగా ఇండెంట్ చేయబడ్డాయి? వీటిపై సవివరమైన నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో రైటింగ్ ప్యాడ్ లేకుండా కుర్చీలను ఉపయోగించే విద్యార్థులతో పరీక్ష నిర్వహించే అంశంపై






నివేదిక ఇవ్వాలన్నారు. పాఠశాలలోని ల్యాబ్ గదులన్నింటికీ తాళాలు వేయకుండా వాటిని క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని వైద్యశాలతో పాటు మెట్ల పక్కన గదులను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో చెల్లాచెదురుగా వున్న %×ఖీ% బాక్స్‌లను శుభ్రం చేయడంతో పాటు ఆవరణను చక్కగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సూర్య

శుక్రవారం 21 ఫిబ్రవరి, 2025

ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు

# సామాజిక భద్రత

**జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేయించండి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** ఈ-శ్రమ్ కార్డు ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుందని, జిల్లాలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా





కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ అంశంపై కార్మిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమల శాఖ, మత్స్య శాఖ, డిఆర్డిఏ, మెప్మా, డ్వామా, వ్యవసాయ, ఐసిడిఎస్ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డు అవసరమైన సమయాల్లో ఆసరా గా నిలుస్తుందన్నారు.. ఈ-శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు యాక్సిడెంట్ లేదా మరణాలు సంభవించినప్పుడు, అసహాయ పరిస్థితుల్లో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఈ-శ్రమ్ కార్డు తగిన సాయం అందించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకున్న అసంఘటిత రంగ కార్మికులకు ప్రమాదాలు జరిగినపుడు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద, మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.. కాబట్టి అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..16 నుండి 59 సంవత్సరాల వయస్సు లోపు ఉన్నవారు, ఇన్కమ్ టాక్స్ పరిధిలోకి రానివారు, ఈఎస్ఐ, ఈపిఎఫ్ సదుపాయం లేని అసంఘటిత కార్మికులు అందరూ నమోదుకు అర్హులని, ఉచితంగా ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ మరియు అనుబంధ శాఖల్లో ఉన్న ఉపాధి పనుల వారు, చిన్న, సన్న కారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలలో పనిచేసే వారు, పాడి పరిశ్రమలో పనిచేసే కార్మికులు, మత్స్య కార్మికులు, తాపీ మేస్త్రీలు, రాళ్లు కొట్టేవారు, సెంట్రింగ్, ప్లంబింగ్, పెయింటర్, ఎలక్ట్రీషన్, వెల్డింగ్, ఉపాధి వర్కర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, మిడ్ డే మిల్ వర్కర్లు, తదితరులందరూ అసంఘటిత రంగ కార్మికుల కిందకు వస్తారని కలెక్టర్ తెలిపారు.అలాగే ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న వారిని, ఆశా వర్కర్లను, స్వయం సహాయక సంఘాల సభ్యులను, ఫిషర్మెన్ అసోసియేషన్ వారితో మాట్లాడి మత్స్య కార్మికులను, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్లో లో డ్రైవర్లు, ఆటో డ్రైవర్ లు, పారిశుధ్య కార్మికులు, చిన్న, సన్న కారు రైతులను, అంగన్వాడి హెల్పర్, ఆయా లను, జల వనరుల శాఖ కాంట్రాక్ట్ లేబర్, చేనేత, కమ్మరి, కుమ్మరి కార్మికులు, మిడ్ డే మిల్ వర్కర్లను, ప్రైవేట్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్, బ్యూటీ పార్లర్ లో పనిచేసే వారిని, హమాలీలను అందరినీ ఈ-శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వీరిని నమోదు చేయించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను, ఎంపిడిఓలను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు... అసంఘటిత రంగ కార్మికులందరికీ సాయం చేస్తున్నామనే భావంతో ఈ అంశాన్ని ఛాలెంజ్ గా తీసుకొని ప్రతి ఒక్కరిని ఈ శ్రమ్ పోర్టల్ లో నమోదు చేయించాలన్నారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు .. వచ్చే సమావేశం నుండి నిర్దేశించిన లక్ష్యాల వారిగా పురోగతిపై సమీక్ష చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.టెలి కాన్ఫరెన్స్ లో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక నెత రాజమహేంద్రనాథ్‌కు

# ఘన స్వాగతం

**పామిడి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మండలానికి వచ్చినటువంటి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రియల్ కమిటీ సభ్యులు రాజమహేంద్రనాథ్ పామిడి కి



రావడం తో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకే గోవిందు జనసేన పార్టీ నాయకుల ఘన స్వాగతం పలికారు అనంతరం రాజమహేంద్ర తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అదేవిధంగా పామిడిలో పెద్ద సంఖ్యలో ఎస్సీ ఎస్టీ కులాల ప్రజలు ఉండడం చేత రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఉపయోగించుకునే విధంగా ఎస్సీ ఎస్టి కార్పొరేషన్, స్టాండ్ ఆఫ్ ఇండియా, వివిధ పరిశ్రమ నుండి లబ్ధి పొందే విధంగా ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పిస్తామని త్వరలో పామిడి మండలానికి పరిశ్రమను నేల కొలపడానికి ప్లీనరీ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు ఈ సమావేశాలకు సహాయ సహకారాలు అందిస్తామని ఇండస్ట్రియల్ గా %బాజ ,ాు% , మహిళలలు ఎదగాలని రాజా మహేంద్రనాథ్ గారు ఎస్సీ ఎస్టీ మార్టిన్ కమిటీ సభ్యులు సాకే గోవింద్ కోరడం జరిగింది కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జి.కొట్టాల సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, జైభీమ్ రాజేష్, నక్కల నవీను, ఎర్రి స్వామి, గోపాలు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టి లింగం దిన్నె గ్రామంలో రెండవ రోజు పూజలందుకున్న ఉత్సవ మూర్తులు

**టి లింగం దిన్నె గ్రామంలో ఉత్సవ పల్లకిని తెలుపు దగ్గరకు తీసుకొని వెలుతున్న గ్రామస్తులు**

**రుద్రవరం డిసెంబర్ 20 సూర్య న్యూస్** మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలో ఉత్సవ మూర్తులకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. అహోబిల



లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాలలో భాగంగా ఉత్సవ పల్లకి తిప్పారెడ్డిపల్లి గ్రామం నుంచి గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఎదురుగా వెళ్లిమంగళ వాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎంపిక చేసిన తెలుపులపై ఉత్సవమూర్తుల పల్లకిని కొలువు తీర్చి ధూప దీప నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ఫార్వేట ఉత్సవాలలో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# భృంగివాహనంపై శ్రీశైలేశుడు

**శ్రీగిరిలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.... భృంగివాహనాధీశులను దర్శించి తరించిన భక్తజనం**

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల శోభతో శ్రీగిరి క్షేత్రం ఇలకైలాసాన్ని















తలపిస్తోంది. పురవీధులు భక్తులతో పోటెత్తుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి భృంగివాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా భృంగి వాహనాన్ని పలు సుగంధ పుష్పాలతో అలంకరించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భృంగి వాహనంపై ఉంచి అలంకార మండపంలో అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణతో ప్రత్యేక పూజాహారతులిచ్చారు. అనంతరం భృంగివాహనాధీశులైన స్వామిఅమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఈ గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటుల వేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ ఢేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, బుట్టబొమ్మలు, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో అలరించాయి. భక్తుల శివనామస్మరణతో, కళా కారుల సందడితో పరమేశ్వరుడి పరమ భక్తుడైన భృంగిపులకించిపోయారు. వేలాది మంది భక్తులు భృంగి వాహనాధీశులైన స్వామి అమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి దీవెనలిమ్మని వేడుకున్నారు. గంగాధర మండపం నుంచి నందిమండపం, బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం శోభయమానంగా సాగింది.

## ఘనంగా కామ్రేడ్ బడే సీతారామయ్య 37వ వర్ధంతి

**చర్ల పిబ్రవరి20 సూర్య న్యూస్:** కామ్రేడ్ బడే సీతారామయ్య 37వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం చర్ల బి ఎస్ రామయ్య భవన్ లొ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం



మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా సీనియర్ కామ్రేడ్ చింతూరు వెంకటరావు మాట్లాడుతూ ఆయనతో కలిసి పని చేసే అదృష్టం నాకు కలిగిందని ఎంతో గొప్ప వ్యక్తి బడే సీతారామయ్య అని అన్నారు. భద్రాచల ఉద్యమ నిర్మాతల్లో %దీూ% రామయ్య ఒకరు అని గుర్తుచేసారు. %దీూ% రామయ్య సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం ఎంతో కృషి చేశారని ,ఆనాడు సిపిఎం పార్టీ ఉదృతంగా ఉంది అంటే అలుపెరుగని కృషిచేసి.. గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ ఎర్రజెండా ఔనిత్యాన్ని తెలియపరిచి పేద ప్రజల అభ్యున్నతి కోసం,అలాగే నిరుపేదల ఆకలి కోసం అహర్నిశలు ప్రజలతోనే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ చర్ల ప్రాంతంలో %ఎజూఎ% పార్టీ బీజాన్ని నాటి ఒక మహొన్నతమై నవ్యక్తి అని కొనియాడారు. ప్రజలలో చైతన్యాన్ని రగిలించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టింది సిపిఎం పార్టీ అనిఅన్నారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ మండలకార్యదర్శి మచ్చ రామారావు ,సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి, బి. నవీన్ , పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ ,దొడ్డిహ రినాధ వర్మ ,తాటి నాగమణి, ఊడుగుల షారోన్, వరదల వరలక్ష్మి ,పార్టీ సభ్యులు విసంపల్లి రమేష్, కాంతయ్య, మల్లారం తదితరులు పాల్గొన్నారు.

ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ఉదయగిరి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలో,




మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు నిత్యవసరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ జాషువా డానియల్ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద పిల్లలు ఉన్నారని, వారికి నిత్యవసరకుల ఇవ్వాలని ఈఎంసీ ఫౌండేషన్ కి తెలుపగా వెంటనే స్పందించి చిన్నారులకు నిత్యవసర సరుకులు ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో, పాస్టర్ జాషువా డానియల్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ,చిన్న వయస్సు నుంచి విద్యార్థులు చక్కగా చదువుకోవాలని మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.

రోడ్లు, డ్రైన్లు నిర్మాణంలో నాణ్యత

## ప్రమాణాలు పాటించాలి

**టూ వీలర్ పై సుడిగాలి పర్యటన నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల**

**రాజమహేంద్రవరం రూరల్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మౌలిక సదుపాయాలు ఏర్పాటులో భాగంగా గ్రామంలో జరుగుతున్న రోడ్లు, డ్రైన్లు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకూడదని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈరోజు పిడింగొయ్యి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి టూవీలర్ పై ఎమ్మెల్యే గోరంట్ల సుడిగాలి పర్యటన నిర్వహించి, గ్రామంలో నూతనంగా నిర్మాణం జరిగిన అనేక రోడ్లను పరిశీలించారు. ఆ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే వద్దకు చేరుకొని, ఎంతో కాలంగా కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడ్డామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులలోనే తమ గ్రామంలో అనేక రోడ్లను నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో త్వరలో మొదలు పెట్టబోయే డ్రైనేజీ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్ని వాసుదేవ్, ఫ్యూచర్ కిడ్స్ చైర్మన్ యేలేటి రవిబాబు, మట్ట శ్రీనివాస్, ముప్పిడి రాంబాబు, కోరాడ వెంకటేష్, మరకుర్తి వెంకటేశ్వరరావు, చిచ్చారి సుబ్బారావు, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.





## అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు చర్యలు – తాసిల్దార్ నిజాముద్దీన్

**హొలగుంద ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో నిరుపేదలు కట్టుకున్న ఇళ్లపై అభ్యంతరం లేకపోతే అలాంటి స్థలాలకు క్రమబద్ధీకరిస్తూ జీవో నెంబర్ 30 మేరకు 2019 అక్టోబర్ 15వ తేదీన కటాఫ్ గేటుగా ప్రభుత్వం ప్రకటించిందని వాటిని క్రమబద్దీకరిస్తున్నట్లు తాసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 30 2019 అక్టోబర్ 15వ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉన్నట్లు రుజువైతే వారికి అర్హత ప్రమాణాల ద్వారా వారి స్థలాలను క్రమబద్ధీకరించి వారికి పట్టాను పొందుపరుస్తామని ఆయన పేర్కొన్నారు.



# ఏపీపీఎస్సీ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతి లేదు

**అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు: డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ**

**కర్నూలు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతించబడని డిఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ తెలియజేశారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఏపీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సమీక్షా సమావేశంను నిర్వహించారు.డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, అనుమతించబడవని అన్నారు.ఈనెల 23 వ తేదీన ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షలు ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. అభ్యర్థులు ఉదయం 09:30 గంటల వరకు గ్రేస్ పీరియడ్ తో కలిపి 9.45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి సాయంత్రం 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందని మధ్యాహ్నం 2.30 వరకు 15 నిమిషాలు గ్రేస్ పిరియడ్ అంటే 2.45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అన్నారు.జిల్లాలో 30 కేంద్రాలలో 9993 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నరన్నారు. అభ్యర్థులు పరీక్ష





కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబర్ 08518-277305, ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని, సందేహాలు ఉంటే సంప్రదించాలని కోరారు.ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రటరీ కుమార్ రాజు, మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ప్రశ్నపత్రం సీరిస్ ను వ్రాసి %ాఏ=% జవాబు పత్రంలో మాత్రమే బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో నిర్దేశించిన ప్రదేశములు సర్కిల్ ను బబుల్ చేసేలా చూసుకోవాలన్నారు. ఎగ్జామినేషన్ పూర్తయిన తర్వాత ఇన్విజిలేటర్స్ జవాబు పత్రాలను జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వి బాబురావు సెక్షన్ ఆఫీసర్లు బ్రహ్మేశ్వర రావు, కే. సుధాకర్ బాబు, ఏ ఎస్ ఓ లు కెఎస్ఎస్ అనిల్ కుమార్, టి ఆంజనేయులు, ఏ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### మొరుసుమిల్లి సంఘటనలో పోలీసులు దాష్టీకంపై

# చర్యలు తీసుకోవాలి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి20 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొరుసుమల్లి లో ఇటీవల జరిగిన హత్య కేసులో సంబంధంలేని వడ్లపూడి సంసోన్




మాదిగపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్ర హింసలు పెట్టిన పోలీసులపై,ఆదేశాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఎమ్మార్పీ ఎస్ ఎంపీఎస్ నాయకులు కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు.వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో సీసీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం చలో మైలవరం కరపత్రాలు రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,ఎంపీఎస్ నాయకులుమంద వెంకటేశ్వరరావు మాదిగ,కోట డానియల్ మాదిగ ,మంద పిచ్చయ్య మాదిగ,ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగ,లింగాల నరసింహులు మాదిగ, కటికల సైదులు మాదిగ, మామిడి రాంబాబు మాదిగ,ఇసుకపల్లి చిట్టిబాబు మాదిగ, వేల్పుల సురేష్ మాదిగ,దేవులూరి టోనీ మాదిగ, వేల్పుల కుమార్ మాదిగ, బూదాల విజయ్ మాదిగ పాల్గొన్నారు.

# అడవిలో నిప్పు పెట్టరాదు

**జంతువులకు హాని తలపెట్టరాదు...సెక్షన్ ఆఫీసర్ కిషోర్.**

**నల్లమల అడవుల్లో ఉన్న శ్రీ ఉల్లెడ ఉమా మల్లేశ్వర స్వామి ఆలయం**

**రుద్రవరం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకునీ నల్లమల అడవుల్లో ఉన్న శ్రీ ఉల్లేడ ఉమా మల్లేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులు





అడవులకు నిప్పు పెట్టరాదని ,జంతువులకు తలపెట్టరాదని చెలమా రేంజ్ పెద్ద కంబలూరు ఫారెస్ట్ సెక్షన్ఆఫీసర్ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నల్లమల అడవుల్లో ఉన్న శ్రీ ఉల్లేడ ఉమామహేశ్వర ఆలయానికి వెళ్లే భక్తులు కాలినడకన వెళ్తూ ఉంటారని ఈ సమయంలో ఫారెస్ట్ అధికారులు సూచించిన విధంగా అడవి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అడవి మార్గంలో వెళ్లే సమయంలో వణ్యప్రాణులు సంచరిస్తూ ఉంటాయన్నారు ,ఈ సమయంలో వాహనాలు లో వెళ్లేవారు శబ్దములు చేయకుండా వెళ్లాలన్నారు. అలాగే బాణసంచా పెల్చడము, లౌండ్ స్పీకర్లు వాడడం, అడవికి నిప్పు పెట్టడం లాంటి చేయరాదన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలను తీసుకుని వెళ్లి వాటిని ఎక్కడ పడితే అక్కడ పడవేయవొద్దన్నారు. ఈ నిబంధనలన్నిటిని భక్తులు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.

### ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖగుప్తా కు అభినందనలు తెలియజేసిన

# ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఢిల్లీ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రేఖగుప్తా కు అఖిల భారత



ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన రేఖగుప్తా ను ముఖ్యమంత్రి పదవి వరించడం ఎంతో సంతోషకరమైన విషయమని డా. కొల్లూరి అన్నారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో నిరంతరం ప్రజా ప్రయోజనాల కొరకు, ఢిల్లీ ప్రజల కు అత్యుత్తమ సేవలను అందిస్తూ ముఖ్యమంత్రి రేఖగుప్తా భారతదేశంలో ఆదర్శ మహిళా ముఖ్యమంత్రిగా అందరి ప్రశంసలను అందుకోవాలని కాంక్షించారు.ఈ సందర్భంగా పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ పట్టణ వరల్డ్ వైజ్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షుడు చిట్టూరి పశుపతినాథ్ బాబు తదితరులు ముఖ్యమంత్రి రేఖాగుప్తకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక కృష్ణాజిల్లా అధ్యక్షులు నాదెళ్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి జవాజి నాగు సభ్యులు భవిరిశెట్టి రాఘవరావు, సేవకుడు కాగిత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోని విద్యాశాఖ అధికారి ...మోహినుద్దీన్

**నేనేం చేసిన నా పై అధికారులు చూసుకుంటారు అని**

**ధీమాతో విచ్చలవిడిగా అవినీతి:ఏఐఎస్ఎఫ్**

**మంత్రాలయం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి మొహినిద్దీన్ పై అనేకసార్లు అవినీతి



ఆరోపణలు చేసినప్పటికీ పై అధికారులు స్పందించక పోవడం చాలా దారుణం ఇప్పటికిప్పుడు ఏదైతే మం డలంలో అంగన్వాడీ టీచర్ల సమావేశం ఉందో ఒక్కో టీచర్ కు ప్రభుత్వం రోజు వారిగా 400 రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ ఒక్కో టీచర్ పై రోజు వంద రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తూ మిగిలిన డబ్బులను తన ఖాతాలో వేసుకుంటున్నాడు ఈ విషయమై కొంతమంది అంగన్వాడీ టీచర్లు జీర్ణించుకోలేక విద్యార్థి సంఘం నాయకుల వద్ద వాళ్ళ ఆవేదనను చెప్పుకోవడం గమనార్హం అదే కాకుండా ఎం ఆర్ సి కి సంబంధించి 1, 30,000 రూపాయలు వచ్చినప్పటికీ ఇంతవరకు దీనికి ఖర్చు చేయకుండా ఆ డబ్బులను వివిధ కారణాలతో కాజేయాలని చూస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంఈఓ మొహిద్దిన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాము ఈ విషయంపై ఐదు రోజులలో విద్యాశాఖ సమాధానం చెప్పకపోతే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

### అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల...

# క్రమబద్ధీకరణకు చర్యలు

**చిప్పగిరి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఎవరైనా పేదవారు ఇంటి నిర్మాణం చేసుకొనుంటే అలాంటి ఇళ్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులజేషన్ స్కీం 2025 పేరిట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. కొత్త జీవో నెం 30 మేరకు 2019 అక్టోబర్ 15 తేదీన కట్ ఆఫ్ డేటుగా ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు వార్షిక ఆదాయం రూ, 1. 20 లక్షల లోపు ఉండాలని, మెట్ట భూమి



పది ఎకరాల లోపు ఉండాలన్నారు. మాగాని భూమి మూడు ఎకరాలు లోపు ఉండాలి. కుటుంబంలో ఎవరైనా రాష్ట్ర, కేంద్ర శాఖలో ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదన్నారు. కరెంట్ వినియోగం 300 యూనిట్లు లోపు ఉండాలన్నారు. మహిళల పేరిటనే ఇంటిని క్రమబద్ధకరించడం జరుగుతుందన్నారు. మూడు సెంట్లకు మించి ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన ధర చొప్పున డబ్బులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఏలాంటి అభ్యంతరాలు లేకపోతే చేసుకోవాలనిఈసదా అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు .అర్హత ఉన్నవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీ లతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలను తెలుసుకోవడానికి మీ దగ్గరలో ఉన్న సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి లేదా తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న అధికారులను సంప్రదించవచ్చున్నారు.

## పెళ్లికి ఆహ్వానించిన సంయుక్త కార్యదర్శి జీవన్

**పామిడి ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి జన సైనికులను జిల్లా సంయుక్త కార్యదర్శి జీవన్ కుమార్ బుధవారం జనసేన కార్యకర్తలతో సమావేశమై



వివాహం మార్చి రెండవ తారీకు ఉన్నందున మీరు ప్రతి ఒక్క రావాలన్నారు అనంతరం మార్చి నెల14 న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పిఠాపురంలో జరుగు తుంది మనమందరం కలిసికట్టుగా ఉండి ప్లీనరీలో కచ్చితంగా పాల్గొనాలి గతంలో అధికారంలో పార్టీ కోసం పని చేశాము ఇప్పుడు కూడా మనమందరం కలిసి కట్టకుండా పనిచేస్తే రాబోయే రోజుల్లో భవిష్యత్తు మన దీనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొట్టాల సూరి,వడ్డే రాము, నక్కల రామాంజనేయులు,జానకి రాముడు,షేక్షావలి,శరత్ కుమార్, ఖాజావలి,జమీర్,సూర్య ప్రకాష్, వీర ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల దాహం తీరునా..?

**సి.బెళగల్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపుగా 1400 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు



మధ్యాహ్న భోజన పథకం అనగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా దాదాపుగా 1400 మంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు. ఈ పాఠశాలలో నీటి కొరత వలన భోజన సమయంలో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులును విచారించగా ఎండాకాలంలో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉంటుంది.అందుకే పై అధికారులు మా పాఠశాలకు ఒక బోరు వేయించాలని, ఆ బోర్డ్ ద్వారా విద్యార్థులకు నీటిని సరఫరా చేయవచ్చని తెలిపారు.ఇదే విషయాన్ని పాఠశాల చైర్మన్ గోవిందును అడగగా గతంలో బోరు వేశారని గత భోజన నిర్వహకులు వేసిన బోరును తిరిగి తీసుకువెళ్లారని పాఠశాల కమిటీ చైర్మన్ గోవిందు తెలియజేశారు . కాబట్టి సి.బెళగల్ ఉన్నత పాఠశాలలో ఒక బోరు వేసి విద్యార్థుల దాహాన్ని తీర్చాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ తెలియజేశారు.

## ఘనంగా సరస్వతి పూజ కార్యక్రమం

**హిందూపురం ఫిబ్రవరి 20సూర్య న్యూస్** స్థానిక హిందూపురం పురపాలక సంఘము పరిధిలోని 23వ వార్డు చిన్న మార్కెట్ నందు ఉన్న బాలికల జూనియర్ కళాశాల లో జరిగిన రెండవ



సంవత్సరం చదువు చున్న విద్యార్థిని లుసరస్వతి పూజలు నిర్వహించడం జరిగింది.వీడ్కోలు సమావేశం మరియు సరస్వతి పూజా కార్యక్రమానికి ప్రత్యేక అతిథి గా విచ్చేసిన గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు మంచి గా పరీక్షలు రాసీ కళాశాల కు మీ తల్లి తండ్రుల కు మంచి పేరు ప్రతిష్ట లు తీసుకుని రావాలని విద్యార్థినిలకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, కౌన్సిలర్ ఆయుబ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధ,మధ్యాహ్నం భోజజం ఏజెన్సీ సభ్యులు,కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు విద్యార్థులు కృషి చేయాలి

**ఘనంగా వేదవ్యాస కాలేజ్ డే వేడుకలు**

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించవచ్చని ఫలితంగా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని






ప్రొద్దుటూరు వేదవ్యాస డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు . గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వాసవి కళ్యాణ మండపంలో వేదవ్యాస కాలేజ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ తర్వాత సాఫ్ట్వేర్ రంగంతో పాటు ఐఏఎస్, ఐపీఎస్,పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో రాణించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. తల్లిదండ్రులు గౌరవాన్ని నిలబెట్టాలని తెలిపారు. అనంతరం కళాశాల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని... అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. అధ్యాపకులు సుబ్బయ్య, కోదండపాణి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో జరిగే క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఉద్యోగాలు సాధించి వేదవ్యాస డిగ్రీ కళాశాలకు జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని చెప్పారు. మాదాసు మురళి మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించడం ఎంతో ముఖ్యమని సూచించారు. అనంతరం నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. నాగరాజు, యాసిన్, రామలక్ష్మి రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వృత్తివిద్యతో స్వయం ఉపాధి

**- హెచ్ఎం మృదులా దేవి**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** వృత్తి విద్య కోర్సులను అభ్యసించే విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని హెచ్ ఎం,మృదులా దేవి అన్నారు.




బుధవారం చిన్నగొట్టిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మృదులా దేవి ఆధ్వ ర్యంలో వృత్తివిద్య కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మృదులా దేవి మాట్లాడుతూ వృత్తి విద్యను ప్రోత్సహించే విధంగా విద్యా ర్థులకు ప్రభుత్వం ఐటిఐ కాలేజీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యను అభ్యసించి ఉద్యోగం లేక నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వృత్తి విద్యతో స్వయం ఉపాధి అవ కాశాలు కలుగుతాయని అన్నారు. స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం సబ్సిడీ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.విద్యార్థులకు వృత్తి విద్య కోర్సులపై ఐ టి ఐ కళాశాలలకు తీసుకెళ్లి ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నిమ్మ కూరి రెడ్డి అప్ప రెడ్డి నాగరాజా మల్లికార్జున రమేష్ దుర్గారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యామిలీ సర్టిఫికెట్,తన భర్త డెత్ సర్టిఫికేట్ తో గత 12 ఏళ్లుగా

# ఇండియన్ బ్యాంకు చుట్టూ తిరుగుతున్న పట్టించుకుని అధికారులు

**ఇండియన్ బ్యాంక్ యాజమాన్యంపై మాపాటి లక్ష్మి ఆరోపణ.... సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల**

**తూర్పుగోదావరి/ సీతానగరం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** వంగలపూడి గ్రామంలో ఉన్న పురుషోత్తపట్నం శాఖ ఇండియన్ బ్యాంక్ నందు ఖాతాదారునిగా ఉన్న మాపాటి వెంకట్రావు 2013 సంవత్సరంలో మరణించడంతో ఆయన భార్య అయిన మాపాటి లక్ష్మి ఫ్యామిలీ సర్టిఫికెట్,తన భర్త డెత్ సర్టిఫికేట్ తో గత 12 ఏళ్లుగా ఇండియన్ బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా తన భర్త నుంచి చివరి ఆదాయమైన మాపాటి లక్ష్మికి చెందాల్సిన 2,60,000 రూపాయలు తనకు చెందకుండా బ్యాంకు మేనేజర్ సర్కార్ మరియు అసిస్టెంట్ మేనేజర్ మనీ చేస్తున్నారని ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలోనే సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మాట్లాడుతూ వంగలపూడి ఇండియన్ బ్యాంక్ చుట్టూ ఏళ్ల తరబడి వృద్ధురాలైన మాపాటి లక్ష్మి తిరుగుతున్నా బ్యాంకు యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ఈ





బ్రాంచ్ నందు ఎన్నో అవకతవకలు ఉన్నాయని ఉన్నతాధికారులు ఏనాడూ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని పలివెల ఆరోపించారు.నేడు వృద్ధురాలైన మపాటి లక్ష్మి తన కూతురు కూలినాలీ చేసిన సంపాదన సరిపోకపోవడం వలన మాపాటి లక్ష్మి ఆరోగ్యం క్షీణిస్తున్నా భిక్షాటన చేస్తూ జీవించే సందర్భాలు ఎదురయ్యాయని పలివెల అన్నారు. ఇలాంటి నిరుపేదలకు అండగా నిలబడాల్సిన బ్యాంకు యాజమాన్యం పేదలవైపు ఎందుకు ఇంతటి వివక్షతను చూపిస్తుందో అర్థం కావడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళా ద్వారా 330 మంది నిరుద్యోగులకు

# ఉద్యోగ అవకాశాలు

**ఇలాంటి అవకాశాలు మరెన్నో కల్పించాలన్న నిరుద్యోగులు**

**మెగా జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా వచ్చిన తెదేపా నాయకులు,ముఖ్యులు**

**మెగా జాబ్ మేళా నిర్వాహకులకు అభివాదం తెలిపిన ముఖ్య నాయకులు, నిరుద్యోగులు**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతున్న నిరుద్యోగులకు బహుజన టైమ్స్ ఎండి









దుర్గాప్రసాద్ మెగా జాబ్ మేళా తో నిరుద్యోగుల ఆశలకు రెక్కలు కల్పించారు. ఇందులో భాగంగానే గురువారం ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్, మరియు ఇతరుల సహకారంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ ప్రయత్నానికి మద్దతుగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్, ఎల్ ఎల్ఎల్సి డి సి చైర్మన్ వెంకట శివప్రసాద్ సహకారంతో ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉద్యోగ ప్రయత్నాలలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఎంతో ఉత్సాహంతో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా విజయవంతంగా సాగిందని బహుజన టైమ్స్ ఎండీ దుర్గాప్రసాద్, యువత కన్నారావు, రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 60 కంపెనీలు హెచ్డిఎఫ్సి, యాక్సిస్, అపోలో, ముత్తూట్ ఫైనాన్స్, ఐసిఐసిఐ, ఫోన్ పే, తదితర దిగ్గజ కంపెనీలన్నీ ముందుకు వచ్చాయని అన్నారు. ఇందులో ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి సుమారు 900 మంది నిరుద్యోగులు మెగా జాబ్ మేళాలో హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఇందులో సుమారు 330 మంది నిరుద్యోగులకు వివిధ కంపెనీలలో ఆఫర్ లెటర్లు అందించి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా తెదేపా నాయకులు రాజా పంపన గౌడ్, యువ నాయకులు మోయిన్, అతావురహిమాన్, తెదేపా నాయకులు నియోజకవర్గం కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**నిరుద్యోగులకు ఉపాధిని కల్పించటం హర్షించదగ్గ విషయం - పత్తిపాటి ఎమ్మెల్యే రామాంజనేయులు,తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

వెనుకబడిన ప్రాంతంలో ఇలాంటి ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో ఎంతో విశిష్టతను చూడకున్న బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్రసాద్ మరియు వారికి సహకరించిన వారికి ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే రామాంజనేయులు, తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మరి కొంతమంది కూడా ఇలాంటి అవకాశాల కోసం నిరుద్యోగులను ఉత్సాహపరచాలని ఆయన అన్నారు.

**సహకారం అందిస్తే మరికొన్ని సేవా కార్యక్రమాలను చేస్తా - దుర్గాప్రసాద్**

తనకు సేవ చేయటం కోసం సహకారం అందిస్తే మరికొన్ని సేవా కార్యక్రమాలను చేస్తాను. అలాగే ఆలూరు వెనుకబడ్డ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే నా ధ్యేయం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి యువతకు సాయం అందిస్తా.

# శివసేవకులతో సమావేశం

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం సాయంకాలం కార్య నిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, శివసేవకుల బృందాల నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ





సమావేశంలో స్వచ్ఛందసేవకు సంబంధించి శివసేవకుల బృంద నిర్వాహకులకు కార్యనిర్వహణాధికారి పలు సూచనలను చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివసేవకులందరూ కూడా అంకిత భావంతో స్వచ్ఛంద సేవలను అందించాలన్నారు. ముఖ్యంగా క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, ఆలయప్రాంగణం, అన్నప్రసాద వితరణ యాత్రిక సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు), కల్యాణకట్ట మొదలైన చోట్ల స్వచ్ఛంద సేవకులు ఇతోధికంగా సేవలను అందించాలన్నారు. శివసేవకులందరు కూడా వారికి కేటాయించిన ప్రదేశాలలో ఆయా సేవలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా శివసేవకులంతా కూడా సమయ పాలనను పాటించాలన్నారు. అదేవిధంగా యాత్రికులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ప్రతి యాత్రికుడిని కూడా దేవస్థానానికి అతిథిగా భావించాలన్నారు. హెల్ప్ డెస్కులో సేవలు అందించే శివసేవకులు భక్తులు అడిగిన సమాచారాన్ని ఓపికతో తెలియజేయాలన్నారు. దేవస్థానం అధికారులు, సిబ్బంది అందరు కూడా శివసేవకులకు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కార్య నిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ. ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, భద్రతా విభాగపు పర్యవేక్షకులు సి.మధుసూదన్రెడ్డి, శివసేవకుల విభాగపు పర్యవేక్షకులు జి. రవి, శివసేవకుల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం ద్వారకా

## తిరుమల వారిచే పట్టువస్త్రాల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం, ద్వారకా తిరుమల వారు గురువారం



సాయంకాలం స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు.ఆ దేవస్థానం కార్య నిర్వహణాధికారి కె.సత్యనారాయణమూర్తి ఈ పట్టువస్త్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి పి. నటరాజారావు, అర్చకులు భాను, వేదపండితులు, సోమశేఖరశర్మ, వెంకటేశ్వరశర్మ ఈ సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, దేవస్థాన అధికారులు, అర్చక స్వాములు, వేద పండితులు, ద్వారకా తిరుమల దేవస్థానం అధికారులకు, అర్చకస్వాములకు స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి.ఈ సందర్భంగా ద్వారక తిరుమల దేవస్థాన కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ద్వారకాతిరుమల దేవస్థానం తరపున సంప్రదాయ బద్ధంగా శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాలలో పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# ప్రతి ఇల్లు సోలార్ రూఫ్ టాప్ తో వెలుగుల హరివిల్లు కావాలి

**విద్యుత్ చార్జీలు చెల్లింపుల భారం తగ్గించాలన్నదే లక్ష్యం...పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి:డిఆర్ఓ కె చంద్రశేఖర రావు**

**కృష్ణా బ్యూరో /మచిలీపట్నం ఫిబ్రవరి 20సూర్య న్యూస్ :** విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కలిగి ఉండి సోలార్ ప్యానెల్ కనెక్షన్ల కొరకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం పై ముందుగా ఉద్యోగులకు అవగాహన కల్పించి లబ్ధిదారులను ప్రోత్సహించడంలో భాగంగా గురువారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో పశుసంవర్ధక, సహకార, దేవాదాయ, తదితర శాఖల ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ బుక్ బిజిలి యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్ధిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించవలసిన అవసరం ఉండదన్నారు. తద్వారా ఆర్థిక ప్రయోజనం పొందగలుగుతారన్నారు. 360 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన మూడు కిలోవాట్ల సోలార్ టాప్ కు రూ 78,400, 240 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన రెండు కిలోవాట్లకు 60 వేల రూపాయలు, 120 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఒక కిలోవాట్ కు 30 వేల





రూపాయలు ప్రభుత్వ రాయితీ ఉందన్నారు.రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్ను గ్రిడ్కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చునని తెలిపారు. బ్యాంకు నుండి రుణం పొందిన లబ్ధిదారులు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ను వినియోగించుకుని ప్రతి నెల సాదరణ విద్యుత్ బిల్లు చెల్లించడం ద్వారా ఆదా అయ్యే సొమ్మును బ్యాంక్ రుణం కింద చెల్లిస్తే రుణం తీరుతుందన్నారు. ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్ను వినియోగించుకుని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సూర్యఘర్ పథకం కింద రుణం కొరకు ధరఖాస్తు చేసుకుంటే కాలయాపన చేయకుండా స్వీకరించిన ధరఖాస్తులను పరిశీలించి తక్షణమే రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించామన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు.సౌర శక్తి విద్యుత్ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహితపర్యావరణ హిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిఆర్ ఓ కె.చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి సాయిబాబు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. వి. ఆంజనేయ ప్రసాద్, ఉద్యోగులు ఉన్నారు.

### నేటి నుండి బయ్యారంలో 3 ఉమ్మడి జిల్లాల స్థాయి

## కబడ్డీ పోటీలు ప్రారంభం

**మహబూబాబాద్ ఫిబ్రవరి 20 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో శుక్రవారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2025 ఫిబ్రవరి 21, 22, 23 తేదీలలో బయ్యారం క్రీడా మైదానం నందు



ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను విజయవంతం చెయ్యాలని నిర్వాహకులు కోరుతున్నారు.ఈ క్రీడలు ఎన్నడూ లేని విధంగా నేషనల్ లెవల్ లో జరిగే విధంగా మ్యాట్స్ పై నిర్వహిస్తున్నారు.కావున క్రీడాకారులు మ్యాట్ షూ ఏర్పాటు చేసుకోగలరు. బయ్యారం మండలంలో అనేక మంది క్రీడా ప్రతిభావంతులు ఉన్నారని,గతంలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో అనేక క్రీడా పోటీలను నిర్వహించిన అనుభవం బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ కు ఉందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. క్రీడాకారులు గమనించి సకాలంలో క్రీడా వేదిక కు చేరుకొని పోటీలను విజవంతం చెయ్యాలని బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు కోరుకుంటున్నారు.

## హత్య కేసులో నిందితులు అరెస్ట్

**గుంతకల్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్**

**గుంతకల్లు ఫిబ్రవరి 20 సూర్య న్యూస్** మండల పరిధిలోని సంగాల గ్రామానికి చెందిన ఎల్లనూర్ జీవన్ కుమార్ అనే అతను తన నాలుగు ఎకరాల పొలం పక్కన ఉన్న ఒక ఎకరా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ ఉండగా, సదరు విషయంపై గుంతకల్లు టౌన్ కు చెందిన



బి.వి.ఆర్ న్యూస్ టుడే యూట్యూబ్ న్యూస్ ఛానల్ నిర్వహిస్తున్న తిరుమలరెడ్డి జీవన్ కుమార్ పై గుంతకల్లు తహసీల్దారు కి ఫిర్యాదు చేశాడని, మరియు డబ్బులు కూడా డిమాండ్ చేయడంతో తిరుమలరెడ్డి పై ఎలాగైనా కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో హత్య చేసినట్టు విచారణలో ముద్దాయిలు ఒప్పుకున్నట్లు గుంతకల్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ హత్య కేసులో జీవన్ కుమార్ తో పాటు బోయ రామాంజినేయులు మరియు బోయ రామన్న ల సహాయంతో ఈ నెల 17 వ తేదీ ఉదయం సుమారు 07.45 గంటల సమయంలో తిరుమల్ రెడ్డి తన మోటారు సైకిల్ పై గుంతకల్లు నుండి సంగాల దేవాలయం దగ్గరలో ఉన్న అతని పొలానికి వెళుతున్నపుడు జీవన్ కుమార్ తన ట్రాక్టరుతో గుద్ది, కాలువలో పడేశినట్టు ముద్దాయిలు ఒప్పుకున్నారాన్నరు. తిరుమలరెడ్డి శవం 18 వ తేదీన మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో కసాపురం గ్రామం నుండి మద్దికేర గ్రామం వైపు వెళ్ళే దారిలో ఉన్న హెచ్ఎల్ఎస్-ఎస్ కెనాల్ బ్రిడ్జి దగ్గరలో గల కాలువలో శవమై తేలినట్టు తెలిపారు.ఈ హత్య కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది అయిన గుంతకల్ గుంతకల్లు రూరల్ ఇన్స్పెక్టర్ అయిన ఎన్. ప్రవీణ్ కుమార్ ని, కసాపురం పోలీసు స్టేషన్ ఎస్సై టిపి.వెంకటస్వామి ని మరియు హెడ్ కానిస్టేబుల్లు వెంకటేష్, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్ కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వర్ రావ్, అంజి, నూర్ మహమ్మద్ మరియు మిగతా సిబ్బందిని గుంతకల్లు డిఎస్పీ ఎ,శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.

### మన రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడిన

## ప్రజా నేత మన లక్ష్మణ్ రావు

**అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**గ్రాడ్యూట్ ఎన్నికల్లో "కే ఎస్ లక్ష్మణ్" రావు గెలుపు ప్రజాస్వామ్యానికి మలుపు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 20సూర్య న్యూస్:** నీతి నిజాయితీ లకు నిలువెత్తు రూపం కే ఎస్ లక్ష్మణ్ రావు ను పట్ట బద్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలిపించాలని రాష్ట్రీయ ప్రజా



కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.ధన బలాన్ని కాకుండా ప్రజా సేవనే నమ్ముకుని రాజకీయాల్లో మూడు పర్యాయాలు మండలి సభ్యునిగా ఎన్నికై ప్రజాభిమానాన్ని చూరగొన్న లక్ష్మణ్ రావు గెలుపు నేడు అనివార్యం . కోట్లు ఖర్చు పెట్టి పట్టభద్రుల దృష్టిని ఏమార్చాలని కుయుక్తులుతో కుట్రలు చేస్తున్న కార్పొరేట్ రాజకీయ పార్టీ అభ్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించి పట్టభద్రుల సత్తాను తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు . రాష్ట్రం అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని , ఈ సమయంలో లక్ష్మణ్ రావు లాంటి నేత అవసరం సమాజానికి వుందని , ఆంధ్రప్రదేశ్ పై నిరంతరం విషం కక్కుతున్న మోడీ సర్కార్ తో కులుకుతున్న ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని పట్ట బద్రులు ఓడించి ఆంధ్రుల ప్రతిష్టకు ఆదర్శంగా నిలవాలని ఆయన తెలిపారు .విభజన సమయంలోను , ప్రత్యేక హెూదా, విభజన హామీల సందర్భంలోను, మోడీ సర్కార్ ఆంధ్రప్రదేశ్ కు దగా చేస్తున్న అనేక విషయాలపై కే ఎస్ లక్ష్మణ్ రావు ఉద్యమ పార్టిలు తోను , ఉద్యమ సంస్థలతో కలసి మన రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడిన ప్రజా నేత మన లక్ష్మణ్ రావు అని గుర్తించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కే ఎస్ లక్ష్మణ్ రావు కు మొదటి ప్రధాన్యత ఓటును వేసి మండలి సభకు పంపటం ప్రతి పట్ట బద్రుడు గురుతర బాధ్యతగా బావించి ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన అభ్యర్దించారు.ఈ మేరకు లక్ష్మణ్ రావు గెలుపుకు న్యాయవాదులు, మేధావులు, అర్పిసి శ్రేణులు , పట్ట బద్రులు, వైద్యులు, విశ్రాంత ఉద్యోగులు , సామాజిక వేత్తలు అవిశ్రాంతంగా కృషి చేయాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఓటర్లను విజ్ఞప్తి చేసారు.

# యువత భరోసా కూటమి ప్రభుత్వం బాధ్యత

**పేరాబత్తులకు పట్టభద్రులంతా పట్టం కట్టాలి ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం ఫిబ్రవరి 20 సూర్య న్యూస్ :** యువతకు భరోసాగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఆయన వెంట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్,వాసిరెడ్డి రాంబాబు,ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్, యువతకు భరోసాగా తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు పాల్గొన్నారు.క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా నియమించిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రకటించడమే దాదాపు విజయం ఖాయమైందని పేర్కొన్నారు.ప్రజా సేవలో నిత్యం బిజీగా ఉండే పేరాబత్తుల రాజశేఖర్ కు అన్ని వర్గాలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు.కొత్తపేట నియోజకవర్గంలో 17 పోలింగ్ స్టేషన్ లు,11వేల 159 మంది పట్టభద్రుల ఓట్లు వున్నాయని అన్నారు.కోనసీమలో 95 పోలింగ్ కేంద్రాలు, కోనసీమ జిల్లాలో మొత్తం 64 వేల మంది ఓటర్లు ఉన్నారని అలాగే ఉభయ గోదావరి జిల్లాలో 456 పోలింగ్ కేంద్రాలు,3 లక్షల 14 వేల 984 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే 6 లక్షల కోట్ల పెట్టుబడులతో కంపెనీలు తీసుకొస్తున్నాయని చెప్పారు. దాంతో 4 లక్షల 10 వేల మందికి






ఉద్యోగావకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు.యువత భవిష్యత్తును తీర్చిదిద్దేది కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు.నాడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలు అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందని త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సిద్ధంగా ఉన్నామని వచ్చే విద్యా సంవత్సరానికి నూతన ఉద్యోగులు విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.పూర్తి మద్దతుతో రాజశేఖర్ ను గెలిపిస్తాం. జనసేన ఇంచార్జి శ్రీనివాస్,తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు పూర్తి మద్దతుతో గెలిపిస్తానని జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు.నియోజకవర్గంలో భారీ మెజారిటీ వచ్చేలా జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాజశేఖర్ గెలుపు తథ్యం,కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం తథ్యమని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీకులు పీవీ గణేష్ కుమార్ అన్నారు.కొత్తపేటలో మంచి నాయకత్వం ఉందని నియోజకవర్గంలో ఉన్న ఓట్లన్నీ దాదాపు కూటమి అభ్యర్థి రాజశేఖర్ కే దక్కించుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, అమలాపురం తెలుగు యువత చిలువూ రి సతీష్ రాజు, నీటి ప్రాజెక్ట్ జిల్లా వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.